★ యేసుక్రీస్తు అందరికి ప్రభువు

RNI APTEL /2006/17980 Postal Regd.No. VSP-142/2012-2014

# క్రైస్తవనాడు

## ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక

**CHRISTAVANAADU**
Telugu Fortnightly, REGD. NEWS PAPER


POST BOX NO.2, OLD DAIRYFORM POST. ADRASHNAGAR,
VISAKHAPATNAM -530 040, ANDHRA PRADESH, INDIA. 9490266640, 9346960601.
christavanaadu1@yahoo.co.in, christavanaadu@gmail.com & y_kanakaraju1@yahoo.co.in

Published from VISAKHAPATNAM సంపుటి : 7 సంచిక : 5 & 6 ఎడిటర్ : వై.కనకరాజు 2012 నవంబర్ 1-15 & 16-30 పేజీలు : 12 ₹ : 10

★ రాబోవు దినములలో చిరకాలము వరకు నిత్యము సాక్ష్యార్థముగానుండునట్లు నీవు వెళ్లి వారి యెదుట పలకమీద దీని వ్రాసి గ్రంథములో లిఖింపుము.

★ వచ్చుతరము తెలిసికొనునట్లుగా ఇది వ్రాయబడవలెను సృజింపబడబోవు జనము యెహోవాను స్తుతించును ★ ఈ మాటలు నమ్మకమును నిజమునైయున్నవి గనుక వ్రాయుమని ఆయన నాతో చెప్పుచున్నాడు


శ్లోకాన్ని చదవడం కంటే లోకాన్ని చదవడం ఎంతో మేలు
- గరికపాటి నరసింహారావు
హైద్రాబాద్





దేవునితో ఎక్కువ సమయం గడిపితే పాపం చేయుటకు సమయమే ఉండదు.
- బ్రదర్ కె. రత్నకుమార్
గుంటూరు.

జనాన్ని భయపెట్టేవాడు పోలీస్‌కాదు. జనాల భయాన్ని పోగొట్టేవాడే పోలీస్.
- పవన్ కళ్యాణ్
(గబ్బర్‌సింగ్ చిత్రంలో)




**★ ఈ ప్రజలు పెదవులతో నన్ను ఘనపరచుదురు గాని వారి హృదయము నాకు దూరముగా ఉన్నది. వారు మానవులు 'కల్పించిన పద్ధతులు' దైవోపదేశములని 'బోధించుచు' నన్ను 'వ్యర్థముగా' ఆరాధించుదురు.**

(భవిష్యత్ ఎరిగిన దేవునిపై మాటను ఇప్పుడు అనేకులు నెరవేరుస్తున్నారు. మీరట్టి కోవకు చెందకూడదనే మా ఆశ).

దేవుడు 'నిత్యారాధకుడు'. ఇది గమనించకే అనేకులు తమకిష్టమైన రోజు ఆరాధిస్తున్నారు. అలానే ఆరాధించుటకు పురిగొల్పుతున్నారు. మరికొందరు 40 దినాలు, రకరకాల దుస్తులు ధరిస్తూ ఆరాధిస్తుండుటా చూస్తున్నాం. అందును బట్టి నూతనంగా దేవుని యొద్దకు వచ్చే 'విశ్వాసులు' గలిబిలికి లోనౌతున్నారు. దేవుని ఇలానే ఆరాధించాలంటూ ఎవరికి తోచినట్లు వారు ప్రకటిస్తున్నారు. తమ తమ ఆధిక్యతలను నిలబెట్టుకొనేందుకు తెగ తాపత్రయ పడుటా చూస్తుంటాం. సత్యమని బైబిలు బయల్పరచిన 'వాక్యము' ఏం చెబుతుందో గమనించి ఆచరించు వారే కొదువగానున్నారు. అందెట్టి సందేహము లేదు.

**★ ఎల్లప్పుడును ప్రభువునందు ఆనందించుడి, మరలా చెప్పుదును,**




**ఆనందించుడి.**

ఒకడు ఈ సంవత్సరము ప్రభువు సంవత్సరమంటాడు. మరొకడు ఈ దినమే ప్రభువుదంటాడు. ఇంకొకడు 40 రోజుల ఉపవాసములు, ఆరాధనలు అంటాడు. లేకుంటే దేవుని సన్నిధిలో నీవు లేవంటాడు. ఇలా ఒక్కొక్కడు ఒక్కో విధంగా 'వారికి నచ్చేట్లు' విశ్వాసులకు బోధించేస్తుంటారు. అట్టివారు 2లో

## అప్పుల్లో కార్పొరేట్ సంస్థలు?!



పేరెన్నికగన్న కార్పొరేట్ సంస్థలు అప్పుల్లో కూరుకు పోయాయనివింటున్నాం. అందు మన రాష్ట్రానికి సంబంధించిన వాటిని గూర్చే వినుట తెలుగువారిని బాధకు గురిచేస్తుందనుట నిర్వివాదం. ఇప్పటికే అనేక అవకతవకలతో ఆర్థిక మోసాలను గూర్చి వింటున్నాం. ఎందరో జైళ్లకెళ్లుటా చూస్తున్నాం. అందు నాయకులు, అధికారులు ఉండుట కడుశోచనీయం. మిస్టర్ క్లీన్‌గా పేరెన్నికగన్న ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి ఈ విషయాల్లో ప్రభుత్వం తరపున ఎలా స్పందించనున్నారో చూడాల్సిందేనంటున్నారు విశ్లేషకులు. పారిశ్రామికంగాను, వ్యవసాయ రంగంలోను ముఖ్యమంత్రి ముందుకు దూసు కెళ్తున్న విధానాన్ని బట్టి ఈ విషయంలో ఆయన నిర్ణయాలు రాష్ట్రాభివృద్ధికే దోహదపడగలవని భావిస్తున్నారు. తద్వారా కాంగ్రెస్‌ను బలపేతం చేస్తారన్న నమ్మకం సొంత పార్టీనాయకుల్లోనూ వ్యక్తమౌతుంది. 2014లోగా కాంగ్రెస్‌ను రాష్ట్ర ప్రజల మన్నన పొందే విధంగా తీర్చిదిద్దగలరన్న భరోసాను కలిగున్నారు. ముఖ్యమంత్రి కిరణ్ కుమార్ రెడ్డి నిర్ణయాలు ఎలా ఉండనున్నాయో వేచిచూడాల్సిందే!

దేవుని కణముకై అన్వేషణా? 3లో
ప్రార్థనంటే విలువుందా?
4లో
ఆజ్ఞాధికార సదస్సు
విశాఖలో 'పాస్టర్స్ డే'
5లో
తెలుసుకుందాం!
చారిత్రాత్మకసత్యం-మేషశిలాఫలకం
6లో
డాక్టర్.. డాక్టర్.. డాక్టర్..
దీనికి అంతేలేకుండా పోతోంది!
సికింద్రాబాద్‌లో డా.పి.జె.స్టీఫెన్ పాల్ బోధలు!
7లో
ప్రార్థనంటూ చిత్ర విచిత్రాలు
ఏది సత్యము? ఏదసత్యము?
8లో
మతోద్ధారణ వేడుకలు
శ్రీమతి 'పద్మలత సుకుమార్' తొలిజ్ఞాపకార్థ కూడిక
9లో
'క్రైస్తవ కళ్యాణ పరిచయ వేదిక'
'ప్రమాదంలో ప్రపంచం'
10లో
హెబ్రోన్ హౌస్ ఆఫ్ వర్షిప్ చర్చ్ 'పాస్టర్స్ డే'
క్రిస్టియన్ ఎడిటర్స్ అసోసియేషన్
11లో
దేవుడు కనబడ్డాడు! నాతో మాట్లాడాడు!!

## NORTH EAST WEST SOUTH

## గుర్తింపు కార్డు తప్పదిక! : రైల్వేశాఖ ఆదేశాలు



డిసెంబర్ ఒకటో తేదీ నుంచి రైళ్లలో 'స్లీపర్ క్లాస్' వెళ్లే ప్రయాణికులు కూడా ఫోటోతో కూడిన గుర్తింపుకార్డును వెంట తీసుకెళ్లాల్సి ఉంటుంది. ప్రస్తుతం ఏసీ ప్రయాణికులకు, తత్కాల్, ఈ-టికెట్‌పై ప్రయాణించేవారికి మాత్రమే గుర్తింపుకార్డు తప్పనిసరనే నిబంధన ఉంది. డిసెంబర్ నుంచి స్లీపర్ క్లాస్, రిజర్వుడు సెకండ్ క్లాస్(2ఎస్), థర్డ్ ఎకానమీ క్లాస్(3ఈ), ఫస్ట్ క్లాస్(ఎఫ్‌సీ) ప్రయాణికులకూ ఇది వర్తిస్తుంది. రిజర్వేషన్ టికెట్ల దుర్వినియోగాన్ని అరికట్టడంతోపాటు, భద్రత కోణంలోను ఉపయోగకరంగా ఉంటుందనే ఈ కొత్త నిబంధనను తీసుకొచ్చారు.

## మోసాలతో నష్టం 6600 కోట్లు!

లక్షా ఎనభై వేల వార్తా కథనాల ఆధారంగా.... దేశంలో వివిధరకాల మోసాలతో గత ఆర్థిక సంవత్సరం(2011-12)లో భారత ఆర్థిక రంగం రూ.6,600 కోట్లు నష్టపోయింది. ఇందులో బాధిత వర్గంగా ఎక్కువ శాతం బ్యాంకులే ఉన్నాయి. ఈ మేరకు ప్రముఖ ఆర్థిక సర్వే సంస్థ ఎర్నెస్ట్, యంగ్ తన తాజా నివేదికలో పేర్కొంది.

**లోకోక్తి : ప్రపంచంలో అందరూ మనసారా కోరుకునేది 'విలువ' అని భారత ప్రజాస్వామ్య వ్యవస్థ నిరూపించింది. - బిల్‌క్లింటన్.**

## పరిపూర్ణానంద... హిందూ రథయాత్ర



ఏడాదిలో భారతదేశం కాషాయభరితమై పరిఢవిల్లుతుందని రథయాత్ర చేపట్టారు. నోస్ట్రడామస్ అనే తత్వవేత్త భారతదేశం 2016 నాటికి ప్రపంచ దేశాల్లో గురుస్థానం పొందుతుందని తెలిపాడన్నారు. ఇది జరగాలంటే ప్రతి ఒక్కరూ హిందూ సనాతన ధర్మాన్ని ఆచరించాలన్నారు. 2014 నాటికి దేశం కాషాయం కావాలన్నారు. ఏ కులమైనా గడప వరకే పరిమితం కావాలని, బయటకు వస్తే అందరూ జైహింద్ నివాదంతో భారతీయతను చాటాలని పిలుపునిచ్చారు. అన్యమతాలను గౌరవిస్తూనే హిందూ ధర్మాన్ని కాపాడుకుందామన్నారు పరిపూర్ణానంద. ( **క్రైస్తవ్యమంటే మతంకాదు ఇక మతమార్పిడికి చోటెక్కడ? క్రైస్తవ్యమంటే కేవలం మనసు మారుట!** *చివరిపేజీలో..*)

## 'తలాక్'... ముస్లిం పురుషులకు చెక్! జమ్మూకాశ్మీర్ హైకోర్టు తీర్పు

జమ్ముకాశ్మీర్ హైకోర్టు జస్టిస్ మసూది తీర్పు చెబుతూ భార్యకు విడాకులు ఇచ్చే విషయంలో ముస్లిం పురుషులకు అపరిమిత అధికారాలు లేవన్నారు. ఖురాన్, షరియా చట్టం నిబంధనలను ఉటంకిస్తూ 'తలక్' చెప్పేందుకు భర్తలకు అపరిమిత అధికారాల్లేవన్నారు. తీర్పులో ఇస్లాంలో తలాక్ తీసుకునే 'మూడు' విధానాలనూ ప్రస్తావించారు. వాటి కనుగుణంగానే విడాకులు పొందొచ్చన్నారు. తలాక్ చెప్పడం ద్వారా భర్త తన బాధ్యతలనుంచి తప్పించుకోజాలలేడన్నారు. సహేతుకమైన కారణం చూపగలగాలన్నారు. అందుకు సంబంధించిన విషయాలనూ ఉటంకించారు.

## గర్భిణులకు ఇక అన్ని పరీక్షలు ఉచితం!

ప్రభుత్వాసుపత్రుల్లో గర్భిణీలకు ఉచితంగా వైద్యసేవలందుతున్నా... చాలా చోట్ల ల్యాబ్, స్కానింగ్ సదుపాయాలు అందుబాటులో లేకపోవడంతో ప్రైవేటును ఆశ్రయించక తప్పడం లేదు. పేదలపై ఎటువంటి ఆర్థిక భారం లేకుండా అన్ని సేవలు ఉచితంగానే అందించేందుకు రాష్ట్ర స్త్రీ, కుటుంబ సంక్షేమ శాఖ జననీ సురక్ష పథకం కింద కొత్త విధానాన్ని అమలు చేయనుంది. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సరైన వసతులు లేకుంటే సమీపంలో ప్రైవేటు ల్యాబ్‌ల సహాయంతో రోగులకు ఉచిత సేవలు అందించాలని నిర్ణయించారు.

**★ సహోదరులు ఐక్యత కలిగి నివసించుట ఎంత మేలు ఎంత మనోహరము**




(మొదటి పేజీ తరువాయి....)

‘దేవుని ఇష్టాన్ని’ తమ జీవితాల్లో ఎప్పటికి నెరవేర్చలేరని ఘంటాపథంగా చెప్పగలను. ఎందుకంటే వారంతా మూసబోధకులు. మనుష్యులు కల్పించిన ఆచారములను అభ్యసించెడి వారు. ‘క్రైస్తవనాడు’ పాఠకులు అలా ఉండరాదన్నదే మా కోరిక. అట్టి వారందరూ దుర్బోధకులే సుమా! వారు చెప్పినట్లు ఒక దినమో, ఒక సంవత్సరమో లేక కొన్ని దినాలో దేవుని ఆరాధించాలని వారికెవరు చెప్పారు? మునుపటి తరం మనుష్యులే గదా! బైబిల్లో దేవుడెక్కడా అలా చెప్పలేదు. ఎల్లప్పుడు ఆనందించమన్న వాక్యం పైన మీరు చదివారు. మూసబోధకులు యేసు, మోషేలు 40 దినాలు దేవునితో ఉన్నారుగదా అనొచ్చు. అయితే యేసు దేవుని ఆత్మవలన అపవాదితో శోధించబడుట కెళ్లారు. మరి వీరూ అలాగే వెళ్తున్నారా? మోషే దేవుని ఆజ్ఞలు తెచ్చేందుకు వెళ్లాడు. మరి వీరేం తెస్తారు? ఆలోచించాలి.

మీ గురించి మీ పిల్లల గురించి ఏడువుడి అని యేసు చెబితే కాదు కాదు మేము నీ గురించే ఏడుస్తామంటూ బయల్దేరజేస్తున్నారు విశ్వాసులను. అట్టి వారిని పొగడేందుకు కొందరు భజన పరులు వారి చెంత ఉంటారు. అట్టి వారెవ్వరికీ బైబిల్లో గల దేవుని ఉద్దేశమేంటో తెల్సుకోవాల్సిన అవసరంలేదు. ఆ అవసరమే వారికుంటే దేవుడు నిత్యమూ ఆరాధింపతగిన వారని విశ్వాసులకు తెలియజేసేవారు. తద్వారా క్రైస్తవులందరూ బైబిలు ద్వారా దేవున్ని దినదినం ఎరుగుతూ నిత్యమూ ఆరాధించేవారే. నిత్యము దేవుని ఆరాధించువారు కొందరేనన్నది ఎవరికి వారే ఆలోచించుకుంటే సుళువుగానే తెలుస్తుంది.

దేవుని ఆరాధించు విధానాన్ని ప్రభువైన యేసుక్రీస్తు ఇలా తెలిపారు.. ఆత్మతోను, సత్యము (వాక్యము)తోను దేవుని ఆరాధింపవలెనన్నారు. ఇప్పుడు చెప్పండి, దేవునిని మీ ఆత్మతో ఆరాధించుటకు సమయాన్ని, సందర్భాన్ని నిర్ణయించుకొనే అధికారం మీకెవరిచ్చారు? మీ అవసరాలకైతే సమయం సందర్భాల్లేకుండా అన్ని కోర్కెలు తీర్చమని దేవున్ని అడుగుట లేదా? ఆలోచించాలి.

మీకో న్యాయం, దేవునికో న్యాయమా? ఆయన మీ అక్కరలు మీ కిష్టమైనప్పుడల్లా విని తీర్చాలా? అలాగే మీ కిష్టమైనట్లే మీకు నచ్చినప్పుడే ఆయనను ఆరాధిస్తారా? అప్పుడు, ఇప్పుడు, ఎల్లప్పుడూ మీ ఇష్టమేనా? మీ విషయంలోనూ మీ ఇష్టమే, దేవుని విషయంలోనూ మీ ఇష్టమేనా! ఇదేం న్యాయం?

‘తండ్రియైన దేవున్ని మన ప్రభువైన యేసు ఆరాధించని, ప్రకటించని సమయాన్ని సువార్తల్లో మనం చూడగలమా? చూడలేము!’ ఆయనకు దేవుడిచ్చిన సమయం అతి తక్కువ సంవత్సరాలు, కానీ మనలో అనేకులకు దేవుడిచ్చిన సమయంలో ఇప్పటికే ఎన్ని సంవత్సరాలు గడిచుంటాయి? ఆలోచించాలి! వారు ఇంకెప్పుడు ప్రకటిస్తారు! ప్రకటించాలంటే ముందుగా ఆయనను ఎరగాలి. అలా ఎరగాలంటే బైబిలు చదివి గ్రహించాలి. తామెరుగని వానిని ఎవరూ ప్రకటించలేరు. అలాగే తామెరుగని వారిని అవసరాలు తీర్చమంటూ అడుగుతున్న ప్రతివారు ముష్టివారు కాదంటారా? ఎందుకంటే మన ఇంటిముందు నిలబడి ‘అడుక్కొనే’ వారికి మనమెవరమో తెలియాల్సిన అవసరం లేదు. అదే ‘అడిగి తీసుకోవాలంటే’ మనమెవరమో తెలియాలి. ‘అడుక్కోవడానికి’ ‘అడిగి తీసుకోవడానికి’ గల వ్యత్యాసాన్ని గుర్తించండి. ఇందులో మీరేకోవకు చెందుతారో పరీక్షించుకోవాలి. మనమెరిగిన వారియొద్దే మనమేదైనా అడిగి తీసుకోగలం. అలాగే వారూ మన యొద్ద తమకు కావల్సిన వాటిని అడిగి తీసుకోగలరు. ఇలా ఒకరి సమృద్ధి మరియొకరికి ఉపయోగపడుతుంది. అలా ఉపయోగపడుట లేఖన నెరవేర్పని కొరింథీయులకు వ్రాసిన రెండవ పత్రికలో చూడగలం.

దేవుని అడిగే అర్హత కలిగి అడిగేవారికి ఏకొదువా ఉండదు. లోకంలో ధనమున్నా, లేకున్నా సమాధానముతో జీవిస్తారు. అందుకు కారకుడు సమాధానానికి అధిపతియైన యేసుక్రీస్తేనని గ్రహించాలి. దేవుడెవరో, ఆయన సంకల్పమేంటో, అదెలా నెరవేర్చుకున్నారో, అందుకు ఆయనేం చేసారో.. తద్వారా సమస్త జనులకు కలిగిన మేలు ఏంటో ఎరుగని వారు దేవుని గూర్చి ఎలా ప్రకటించగలరు. ప్రకటించుటకు అవసరమయ్యే వాటిని గూర్చి దేవుని ఎలా అడుగగలరు? ఆలోచించాలి! క్రైస్తవులమైన మనకో మహద్భాగ్యముంది.. అదే బైబిలు! బైబిల్లోగల దేవుని చిత్తాన్ని గ్రహిస్తుంటే ఆయనను ఆరాధించక ఉండలేం. కాబట్టి నిత్యము ఆరాధించగలం. తద్వారా మన పిల్లలకూ అదే అలవాటవుతుంది. అందువల్ల కుటుంబం ఆశీర్వదించబడుతుంది. అనేకులకు ఆశీర్వాదకరంగా మారుతుంది. దేవుడట్టి విధంగానే ప్రతి కుటుంబమూ ఉండాలని ఆశిస్తున్నారని బైబిలు చెబుతుంది. కుటుంబములు దేవుని చిత్తానుసారంగా కలుగజేయబడినవి. ఆ కుటుంబములో మనమో భాగమవుట ఆయన సంకల్పం. అందునుబట్టి మనము ‘దేవునికి స్తోత్రము’ చెల్లింపబద్ధులం. మనం కుటుంబంతో సహా దేవుని నిత్యము ఆరాధిస్తే ఆయనచే నిర్మించబడిన మన శరీరము ఆయన చిత్తప్రకారము పాడవకుండా చూచుకొనుట ఆయనకు తగును. ఈ విషయాన్ని బైబిలును కలిగిన వారే ఎరుగకుంటే ఇక ఇతరులకెవరు చెప్తారు?! మనం కట్టిన నిర్మాణాలనే పాడవకుండా ఎప్పటికప్పుడు మనం పర్యవేక్షిస్తుండగా.. మరి ఘనమైన, ఆయన నిర్మాణాలమైన మనల్ని ఆయన పరిరక్షించరా? అది దేవునికి అల్ప విషయము. అది ఆయన ప్రణాళికలో ఓ భాగమే సుమా! కాబట్టి సర్వలోకులకు తండ్రియైన దేవుడు మరియు మన ప్రభువైన యేసుక్రీస్తు నిత్యారాధకులే సుమా! అట్టి దేవున్ని బైబిల్లో వ్రాయబడిన వాటిని చదివి గ్రహించాలి. దాన్ని బట్టి మాత్రమే మనము నిత్యమూ ఆరాధించాలి. అలా కాకుండా మీకు నచ్చినట్లుగాని, మిమ్మల్ని నడిపే నాయకుల ఇష్టప్రకారం గాని ఆరాధించుట తగదు. అట్టివారు దేవునికిష్టులుకారు. ఎప్పటికీ కాలేరు. ఎందుకంటే అట్టివారి ఆరాధన వ్యర్థమంటోంది బైబిలు.

**★ ‘మీరు’ నియమించిన ‘మీ’ పారంపర్యాచారముల వలన దేవుని వాక్యమును ‘నిరర్థకము’ చేయుదురు.**

కాబట్టి దైవచిత్తానుసారంగా ఆయనను, ఆయన కుమారుడైన యేసుక్రీస్తుని నిత్యము ఆరాధించు కోవలో అందరూ ఉండాలని ఆశిస్తున్నా. నిత్యారాధకులైన మన తండ్రియైన దేవునికి, ఆయన కుమారుడైన యేసుక్రీస్తుకి స్తోత్రము చెల్లిస్తున్నా.

వాక్యమైన యేసుని నిత్యం ఎరగండి, ఆరాధించండి.. అప్పుడే తండ్రియైన దేవున్ని సుళువుగా ఎరుగగలరు, ఆరాధించగలరు. యేసుని ఎరిగితే.. దేవున్నెరిగినట్లే నని బైబిలు భరోసానిస్తుంది.

**(క్రైస్తవనాడు పేపర్లో పతాక శీర్షికగా తొలినాళ్లనుంచి ప్రభువైన యేసుని మహిమ పరుస్తున్నాం. తద్వారా అనేకులకు సువార్త ప్రకటిస్తున్నాం. లోపల పేజీల్లో బైబిలుకు సంబంధించిన అనేక వివరణలు ఇస్తూ విశ్వాసులను కాపర్లను బలపరుస్తున్నాం. ఇది క్రైస్తవనాడు ఒరవడి. అందెట్టి సందేహాలు, ప్రశ్నలున్నా కార్యాలయానికి ఉత్తరం వ్రాయుట మరువకండి. -ఎడిటర్)**

## డా. పి. జోషి ఇలా అన్నారు!

## చేతి రుమాళ్లు స్వస్థపరచవు! నూనె డబ్బాలు బాగుచేయవు!!



ఈ మధ్యే ఓ టి.వి. కార్యక్రమంలో డా.పి. జోషి ఇలా అన్నారు... చేతి రుమాళ్లు కొనుక్కుని రాసుకుంటే స్వస్థతరాదు. అలాగే నూనె డబ్బాలు కొనుకుని రాసుకున్నా బాగుపడదు. చేతి రుమాళ్లు, నూనె డబ్బాలు అమ్ముకున్న వారందరూ సాతాను సంబంధ బోధకులే. అవి లేఖనాలకు వ్యతిరేకం. విశ్వాసులు ఈ సంగతులన్నీ తెలుసుకోవాలి అన్నట్లు వివరిస్తూ డా.పి. జోషి మాట్లాడారు.

## ‘షష్ఠిపూర్తి’ క్రైస్తవులు జరుపుకోవచ్చా?

❑ జరుపుకుంటున్న వారిని క్రైస్తవులనొచ్చా? ❑ అట్టివారు క్రైస్తవులకు నేర్పేదేంటి?

❑ లోకం వెంబడి‘పోయే’ వారు క్రైస్తవులెట్లగుదురు?

లోకాన జరుగుతున్న కొన్ని పరిణామాల వల్ల ఇత్యాది ప్రశ్నలెన్నో క్రైస్తవుల్లో అనేక చర్చలకు దారితీస్తున్నాయి. వాటన్నిటికి జవాబు బైబిలును బట్టి ఇవ్వాలని రాష్ట్రవ్యాప్తంగా మమ్మల్నెందరో కోరారు. వారి కోరిక తదుపరి ‘క్రైస్తవనాడు’ల్లో తీరబోతోంది. రాబోయే ‘క్రైస్తవనాడు’ పేపర్లు మిస్సవకండి... చందాదారులై ప్రోత్సహించండి. - బ్రదర్ వైకెయార్.




**పాఠకులకో విన్నపం:** గత ‘క్రైస్తవనాడు’ (సెప్టెంబర్16-30 & అక్టోబర్ 1-5) పేపర్లో సాంకేతిక కారణాల వల్ల మరియు టైపింగ్‌లో దొర్లిన పొరబాట్ల వల్ల కొన్ని ‘ఫాంట్లు’ మిస్సయ్యాయి మరియు అక్షర దోషాలొచ్చాయి. అందుకు చింతిస్తున్నాం. ఇకపై మరింత జాగ్రత్త పడగలమని తెలియజేస్తున్నాం. పాఠకులు అర్థం చేసుకొని ఎప్పటిలానే మమ్మల్ని ఆదరిస్తారన్న నమ్మకంతో... -ఎడిటర్

క్రైస్తవనాడు
ఆధ్యాత్మిక, సామాజిక వార్తా పక్షపత్రిక
సంపుటి : 7 సంచిక : 5&6 2012 నవంబర్ 1-15 & 16-30



# దైవాత్మ ఉంటే?!

మనలో ప్రతివారు దైవాత్మను గూర్చిన చర్చ వినుటైనా లేక పాల్గొనుటైనా సహజం. రాష్ట్రంలో 'దైవాత్మ' అన్నది ఓ చర్చనీయాంశంగా మారింది. నీలో దైవాత్మ ఉందా? నేడో ఒకర్నొకరు విమర్శించుటా చూడగలుగుతున్నాం. పరిశుద్ధాత్మ కార్యాలంటూ చౌకబారు చేష్టలు చేస్తున్నవారు ఈ మధ్యకాలంలో మరీ ఎక్కువైపోతున్నారు. ఆ కార్యాలు ఇతరుల్లో అనేకరకాలుగా చర్చలకు దారితీస్తున్నాయి. వాటిపై విమర్శలూ ఎక్కువగానే ఉన్నాయి. ఎవరిష్టానుసారంగా వారు ప్రవర్తిస్తూ అదంతా పరిశుద్ధాత్మ కార్యాలేనంటూ ఊదరగొడుతున్న దొంగలూ ఉన్నారు. బైబిల్లో లేనివి, అనగా వ్రాయబడనవి చేసేస్తామంటూ తమ పబ్బం గడుపుకుంటున్నవారూ ఎక్కువగానే ఉన్నారు. అసలింతకూ అట్టివారికి పరిశుద్ధాత్మ లేక దైవాత్మ అంటే ఎంటో తెలుసా అన్నది మిలియన్ డాలర్ ప్రశ్న. దేవుడు పరిశుద్ధులు. పరిశుద్ధుడైన దేవుని ఆత్మే 'పరిశుద్ధాత్మ'. ఆ ఆత్మను కలిగున్నవారు తమ కుటుంబ సాక్ష్యాలను దేవుని మాటలను బట్టి కాపాడుకొంటారు. తద్వారా క్రీస్తుకు శిష్యులుగా ఈ లోకాన మనగలుగుతారు.. గుర్తించబడతారు. ఇదీ తమ కుటుంబమని లోకానికి ఘనంగా ప్రకటించుకోగలుగుతారు. అట్టి సాక్ష్యం గలవారే దేవుని కుటుంబీకులు. తుదకు దేవుని చేరతారు. చచ్చేముందు కూడా ఈ లోకాన జీవించాలన్న ఆశ చావక బ్రతికేందుకు ఎవర్నీ ప్రార్ధన చేయమని వేడుకోరు. అందుక్కారణం చావైతే లాభమని ఎరిగి దేవుని చెంతకెళ్లేందుకు బహు వేగిరపడతారు. తమ ఆత్మలను దేవునికి అప్పగించుకుంటారు. లోకాన జీవించేటప్పుడు ఇతరులను మోసాలు చేయరు. తామూ మోసగించబడరు. ఆస్తులకై వికృతాలోచనలు చేస్తూ వాటి కోసమే ప్రయాసపడరు, వెంపర్లాడరు. దేవుని కోసం అహర్నిశలు శ్రమిస్తారు. ఈ లోకాన అది కావాలి, ఇది కావాలి అన్న గొంతెమ్మ కోర్కెలు కోరరు. ఇతరులను అలా కోరమనీ బోధించరు. తప్పుని వెంటనే ఖండించుటకు వెరవరు. ఒప్పుని తాము చేసి చూపుతూ అనేకులకు మాదిరిగా ఉంటారు. క్రీస్తు కోసం ఆత్మల సంపాదనకై తమకున్న దాన్ని అది ఆస్తియైనా, సమయాన్నైనా పోగొట్టుకునేందుకు వెనకాడరు. దాన్నో మహద్భాగ్యంగా ఎంచుకొని దేవుని కోసం ఇష్టంగా కష్టపడతారు. తద్వారా దేవుని కృపకు పాత్రులై ఘనులుగా ఎంచబడతారు. ఇవి మచ్చుకు కొన్నే! ఇంకా ఎన్నో విధాలుగా దైవాత్మ ఉన్న వాళ్ల జీవితాలను గురించి బైబిల్లో దేవుడు వ్రాయించారు. ఇపుడాలోచించండి! దైవాత్మ ఉన్న వారెవరో... లేనివారెవరో! వారి బ్రతుకులే అందుకు సాక్ష్యమిస్తాయి గమనించండి.

★ "ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తము...... మా కొరకు ప్రార్థించుడి"

వై.కె.

ఎడిటర్ కుటుంబీకులు వ్రాస్తున్న వివరణలన్నీ అప్పటికి తగినంతమాత్రమే. సంచలనాత్మక విషయాలు, త్వరలో అని ప్రకటించినవి వీలును బట్టి ప్రచురిస్తాం. కాబట్టి రాబోవు సంచికలను మిస్ కాకండి.

'వివేకియైనవాడు తన విద్యను దాచి పెట్టును' అన్న బైబిలు వాక్యాన్ని బట్టి వై.కె.రాజు, వై.ఎల్. రవిరాజుల రచనల్లోగల వాక్యాలకు ★ గుర్తు ఇవ్వడమైంది.

# దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం

బైబిల్ / దేవుని మాట × సైన్స్ / శాస్త్రజ్ఞుల మాట

"క్రైస్తవనాడు" ద్వారా అనేకులకు మేలు కలుగుటకై విజ్ఞాన విషయాలను అనగా నేటి వరకూ సైన్స్ సాధించిన ప్రగతిని గూర్చి వివరిస్తూ, ఆ ప్రగతంతా దేవుని అనంత జ్ఞానంలో కొంతమాత్రమేనని తెలియజేప్పుటకు చేయు ప్రయత్నమే ఈ "దేవుని జ్ఞానం - మానవ విజ్ఞానం" శీర్షిక ముఖ్యోద్దేశము.



బ్రదర్ వై.ఎల్. రవిరాజు
(ఎడిటర్ పెద్ద కుమారుడు)

## దేవుని కణముకై అన్వేషణా?

దైవకణాన్ని కనుగొనేందుకు కొన్ని సంవత్సరాలనుండి అనేకమంది శాస్త్రవేత్తల కఠోరంగా శ్రమిస్తున్నారు. సంవత్సరాలైతే గడుస్తున్నాయిగాని అన్వేషణలు మాత్రం ఆగలేదు. తమ జీవితాలను ఫణంగా పెట్టి దైవకణంపై చేస్తున్న సుదీర్ఘ పరిశోధన ఎందుకని ఆలోచిస్తే... ఒక వినూత్నమైన అంశం.. 'దైవ కణం' కనిపెట్టాలన్నదే సంకల్పానికి కారణం. తద్వారా ఈ విశ్వ ఆవిర్భావం తెలుసుకోవాలనే ఆశ. క్రమేణా విశ్వ రహస్యాన్ని చేధించాలనే తపన. ఖర్చుకి, కష్టానికి వెనుకంజవేయకుండా దైవకణంపై ఇప్పటికీ కొనసాగుతోంది పరిశోధన. ఇదీ నేటి మానవ విజ్ఞానం. విశ్వం ఆవిర్భవించిన తరువాత చివర్లో మనిషి ఆవిర్భావం జరిగిందన్నది ఓ వాదన. చివర పుట్టిన మనిషి మొదట ఆవిర్భవించిన విశ్వ రహస్యాన్ని తెలుసుకొనుటకు పరుగులు తీస్తున్న కాలంలో మనమున్నాం. విశ్వ రహస్యాన్ని కనిపెట్టాలంటే ముందు దేవుని కణాన్ని తెలుసుకోవాలనే ఓ క్రొత్త ఆలోచనతో ఈ పరిశోధనలు జరుగుట ఎంతో ఆశ్చర్యాన్ని కల్గించేదే. శాస్త్రవేత్తలంటేనే ఏదీ ఓ పట్టాన అంగీకరించరని మనకు తెలుసు. అందులో నాస్తికులైన శాస్త్రవేత్తలైతే దేవుడు అన్న పదాన్నే ఒప్పరు. అటువంటిది వారే కాదుగాని ఆస్తికులు సైతం 'దేవుని కణం' అని మాట్లాడుతున్నారు. దేవుడు ఉన్నాడని పరోక్షంగా ఒప్పుకుంటున్నారు. అదెలాగంటే... విశ్వ ఆవిర్భావానికి కారణం ఒక కణమని, దాని వల్ల వచ్చిన విస్ఫోటనం జరిగి ఈ విశ్వం ఆవిర్భవించిందంటున్నారు. ఆ కణాన్నే 'దేవుని కణం'గా పరిగణిస్తున్నారు. ఈ పరిశోధనల సారాంశాలు గత కొంతకాలంగా మీడియా ద్వారా వెలువెత్తుతున్నాయి. మళ్లీ వాటిని వివరించక్కర్లేదు. నేను కేవలం 'దేవుని కణం' గురించే వివరిస్తా!

దేవున్ని ఈ లోకంలో అనేకమైన పేర్లతో పిలుస్తున్నారు, కొలుస్తున్నారు. క్రైస్తవులూ ఇందులో మినహాయింపుకాదు. పేర్లన్నీ ఒకసారి పక్కన పెడదాం. ఎందుకంటే ఆ పేర్లలో అనేకం చాలామందికి నోళ్లు తిరగవు. ఇప్పుడు వాటి గురించి ఈ పేపర్లోనే కాదు గాని మాటల్లో కూడా చర్చించాలంటే చాలా సమయం పడుతుంది. ఇప్పుడు వాటి సంగతి అప్రస్తుతం. అందుకే దేవుని 'కణం'గానే మట్లాడుకుందాం. ఇంతకు కణమంటే ఏంటి? బ్రతికున్నదాన్ని కణమంటామా లేక చలనం లేనిదాన్ని కణమంటామా? ముమ్మాటికీ బ్రతికున్నదాన్నే కణమంటారని పాఠ్యపుస్తకాల్లో చదువుకున్నాం. దీన్నిబట్టి దేవునికి జీవం ఉందని స్పష్టమౌతుంది. మరి ఆ కణాన్ని గూర్చి జీవమున్న మనిషి ఆలోచించుటకు కారణం ఏంటోనని ఆలోచిస్తే ... దేవుని కణమే మనిషిలో ఆత్మరూపాన ఉందంటారు దేవుని నమ్మినవారు. కాదనుటకు వీలులేకుండా దేవుని గ్రంథంగా క్రైస్తవులచే పిలువబడుతున్న బైబిల్లో వ్రాయబడింది. తన జీవం గల ఆత్మను ప్రారంభ మనిషి దేహంలో ప్రవేశింపజేసినట్లు స్పష్టంగా లిఖించబడింది. ఆ ఆత్మను కల్గియున్నారు కాబట్టే మనుష్యులు విజ్ఞానంపైపు పరుగులు తీస్తున్నారు. చివరకు దేవుని కణాన్ని తెలుసుకోవాలనీ పరిశోధనలు చేస్తున్నారెక్కడో, ఎలానో ఉందని! మనిషిలోనే 'దేవుని కణం' ఆత్మ రూపంలో ఉందని గ్రహించుట ఎంతో ముఖ్యం. కణానికి ఆత్మకి సంబంధం ఏంటని ఆలోచిస్తున్నారా? చదవండి...

తండ్రి నుంచి తల్లి అండంలో ప్రవేశించేది కణమేనని మనకు తెలుసు. ఆ కణం కొన్ని నెలలకు ఆత్మ(జీవం)తో కూడిన దేహాన్ని సంతరించుకుంటుంది కదా. అలా జరుగుటకు కారణం...ప్రవేశించిన కణానికి ఆత్మను కల్గిన దేహాన్ని తయారుచేస్తానన్న దేవుని వాక్యమే మనకు శిరోధార్యం.

**★ నీ చేతులు నన్ను నిర్మించి నాకు రూపు ఏర్పరచెను.**

కాబట్టి దేవుని కణం కోసం ఎక్కడో ఆన్వేషించక్కర్లేదు. మనమే ఆయన కణము.ఆ కణమే మన స్వరూపము.

క్రైస్తవనాడు డిటిపి, పేజ్‌మేకింగ్ & డిజైనింగ్ : జె.సి. డిజైన్స్ [illegible] 121588, 9985656511

**గమనిక :** మీ రచనలు, వ్యాసాలు, ప్రసంగాలు, కవితలు, పద్యాలు, ఏవైనా సరే మేము ప్రచురించాలంటే భారతదేశ సార్వభౌమత్వానికి, భారత రాజ్యాంగానికి భిన్నంగా ఉండరాదు. లోకోక్తులు, టిప్స్, జనరల్ స్టడీ బిట్స్ సేకరణలు.

మునుపటి సంచికల్లో గల కొన్ని శీర్షికలు అనేక మంది పాఠకుల కోరికపై మరలా వీలును బట్టి ఇస్తున్నాం. అందువల్ల కొన్ని రిపీట్ అవుతున్నాయి. ★ ముందు జరిగినదే ఇప్పుడును జరుగును; జరుగబోవునది పూర్వమందు జరిగినదే; జరిగిపోయినదానిని దేవుడు మరల రప్పించును

క్రైస్తవనాడు విస్తరించేందుకు చందాలు పంపి సహకరించండి.మీ అనుదిన కుటుంబ ప్రార్థనల్లో గుర్తుచేసుకొండి. మీ స్నేహితులకు పరిచయం చేసి ప్రోత్సహించండి.

CHRISTAVANAADU ON LINE A/C
Current Account No. : 13 96 111 00 00 00 52
Andhra Bank, Adarsh Nagar Branch, Visakha-530 040.


**Head Office :** 16-461, J.B Nagar, Sector - 5, Arilova, Visakhapatnam - 530 040
Andhra Pradesh, India. **9490266640, 9346960601**
**Branches : MEDAK** (SADASIVPET) **HYDERABAD** (BHEL)
**SKLM** (CHILAKAPALEM JN.) & **EAST GODAVARI** (SAMALKOT JN.)
e-mail : christavanaadu1@yahoo.co.in / y_kanakaraju1@yahoo.co.in

క్రైస్తవనాడులో ప్రచురించబడే ఇతరుల రచనలు ఆయా రచయిత / రచయిత్రిల వ్యక్తి గత అభిప్రాయాలు మాత్రమే. పత్రిక పాలసీకి ఎటువంటి సంబంధం లేదు. అడ్వర్టైజ్ మెంట్స్‌పై స్పందించే ముందు క్షుణ్ణంగా విచారించుకోండి. ఈ పత్రికకు ఏ విధమైన సంబంధంలేదు.

సం॥ చందా ₹200. చందాదారులకు పెళ్లి, పుట్టినరోజు, స్మారక ప్రకటనలు **ఉచితం!** చందాదారులకు మాత్రమే రెగ్యులర్‌గా పంపబడుతుంది. పత్రిక అందని చందాదారులు ఉత్తరాల ద్వారా మాత్రమే ఆ సంగతి మాకు తెలియజేయాలి. లేకుంటే మేం బాధ్యత వహించలేం. చందాలు, ప్రకటనలకు సంబంధించిన సొమ్ముకు తగు రసీదు వెంటనే తీసుకొని 9490266640, 9346960601 నంబర్లకు ఫోన్ చేయండి.

## చాకిరేవు

-ఎడిటర్




**దే**వునితో మాట్లాడే అవకాశం మనకు ప్రార్థనిస్తే, ఆ అవకాశాన్ని ఆశాశ్వతమైన ఈ లోక సంబంధమైన వాటిని అడుగుటకు వాడుకోవచ్చా?! ఒక వేళ అడిగారనుకోండి వాటిని దేవుడిస్తే వాటిని అనుభవించుటకు మన శరీరారోగ్యం బాగుండాలి కదా! అప్పటివరకు జీవించి ఉండాలి కదా? లోకానికి సంబంధించినవి మనం చేసుకొన్నవి. వాటిని మనం సంపాదించిన ధనంతో కూర్చుకోవచ్చు. వాటికంటే మంచి వాటినీ కొనుక్కోవచ్చు. కాని శరీరానికి సంబంధించిన ఆరోగ్యాన్ని, కుటుంబ సంక్షేమాన్ని ఎవరిస్తారు? దేవుడేకదా. శరీరానికి సంబంధించి ఏ రుగ్మత వచ్చినా ధనంతో బాగుచేసు కోగలమనకొనుట కేవలం అమాయకత్వం మాత్రమే. అదే నిజమైతే ఈ లోకంలో ధనవంతులెవరూ అనారోగ్యంతో ఉండరు, చావుకులోనవరు. కాబట్టి మన వల్ల కాని వాటిని అనగా మానవులకు అసాధ్యమైన వాటికొరకు దేవుని వేడాలి. అతి స్వల్ప విషయాల కొరకు ఎదుటి వారిని ప్రార్థించమని అడుగుతూ ఎవరికీ లోకువ కారాదు. అత్యున్నతమైన దేవునితో మాట్లాడునప్పుడు మనం కోరేది అత్యున్నతంగానే ఉండాలని గుర్తుంచు కొనుట అవశ్యం. ఉదాహరణగా వీధికాలువకు గట్టుకట్టించమని మనతో ముఖాముఖిగా మాట్లాడుటకు అవకాశమిచ్చిన ముఖ్యమంత్రిని అడుగుతామా? అడగలేముకదా. వీధికాలువలను గూర్చి వార్డు మెంబర్లను అడగాలి. అలాగే పనిని బట్టి మనమడిగే నాయకుల స్థాయి మారుతుంది. ఇప్పుడైనా ఆలోచించండి! అందరికి అధికారి, పరిపాలకుడైన ప్రభువును అడిగేది ఎట్టి విధమైనదిగా ఉండాలో! మా కొరకు ప్రార్థించండి అని ఒకరి కొకరు 'ఫ్యాషను'గా చెప్పుకొనుట అత్యంత బాధాకరమని దేవుని మనసెరిగిన క్రైస్తవ పెద్దలెందరో అభిప్రాయపడుతున్నారు. వారి మాటల్లో గల ఆవేదనే నేను మీకీ శీర్షిక వ్రాయుటకు అవకాశం కల్పించింది. ప్రార్థించండి! అని ఇకపై ఎవరూ ఏదో మామూలుగా అనరాదని వారభిప్రాయమే కాదుగాని నా అభిప్రాయం కూడా. వారి మాటల్లో నాకైతే ఎంతో నిజం కనబడుతోంది. మీకెలా అన్పిస్తుందో మాకు వ్రాయండి. అనేకుల అభిప్రాయాలు మరెందరో ప్రభువునెరుగుటకు మేలు చేస్తాయని మా నమ్మకం. మనం కోరేవి దేవుని దృష్టిలో గొప్పవిగా కనబడాలి. అవి దైవోద్దేశాన్ని నెరవేర్చునవై ఉండాలి. మన ఉద్దేశాలను నేరవేర్చుకొనుటకు కోరేకోర్కెలు దేవుడెప్పటికి తీరుస్తాడో చెప్పలేం. ఆయన చిత్త ప్రకారం మనమేది అడిగినా అది వెంటనే నెరవేర్చే దేవునినే మనం కలిగియున్నామని ఎల్లప్పుడు గుర్తుంచుకోండి. ఆయనకు మనం పిల్లలం. పిల్లల కోర్కె తీర్చుట తండ్రికిష్టమే. కాబట్టి మనం కోరే కోరిక వల్ల వచ్చినవేవైనా మనల్ని దేవునికి దూరం చేస్తాయెమోనని జాగ్రత్తగా చూచుకోవాలి. దేవునిని, ఆయనను ఆనందింపజేసే విధంగాను, దేవుని పనులు నెరవేర్చుటకు ఉపయోగకరమైనవిగాను ఉన్నవాటిని మనం కోరితే దేవుడు తప్పక అనుగ్రహిస్తారు. అది తెలిసినా మనలో కొందరు ఎన్నాళ్ళనుండో ప్రార్థిస్తూ అడుగుతున్ననూ పొందని వారుగానే కనబడతారు. ఇంకొందరు గొప్పగా ప్రార్థిస్తామని చెప్తుంటారు. ప్రార్థనకే అధిక సమయం వెచ్చిస్తామని చెప్పువారు గలరు. కాని వారి ప్రార్థనలకు జవాబు లేదంటుంటారు. అంటే వారి కోర్కెలు తీరుట లేదని గ్రహించవచ్చు. ఎందుకిలా జరుగుతుందని వారికై వారు ఆలోచించుకోవాలి.

**★ జనులు నీ ధర్మశాస్త్రము ననుసరింపక పోయినందుకు నా కన్నీరు ఏరులై పారుచున్నది.**

అంతగా మేము ప్రార్థిస్తున్నను శ్రమలెందుకు వస్తున్నాయని అట్టి వారు ఆలోచించుకోవాలి. వీరిలో మరికొందరైతే దేవుని పనులు చేస్తున్నామని చెప్తుంటారు. అంటే ధర్మాలు, సహాయాలు, రోగులకొరకు సహాయం, దేవునికే ఆలయాలు, అన్నదానాలు మొదలగునవన్నమాట! అయినను వారి క్రియలు వారిని అనేక సార్లు కాపాడలేక పోవుట చూస్తుంటాం. అటువంటివారు ఒకటి ఆలోచించాలి. దేవుని పనులంటే అవేనా? అవే అయితే అటువంటి పనులు క్రైస్తవేతరులెందరో చేస్తున్నారు. వారికి వీరికి తేడాఏంటి? వారికి బైబిలు లేదు. యేసుక్రీస్తునెరుగరు. తేడా ఇరువురి మధ్య బైబిలు కనబడుతుంది. తద్వారా క్రైస్తవులు యేసుక్రీస్తుని తెలుసుకుంటుంటారు. తెలుసుకుంటున్న వీరు క్రీస్తు పనులు సంపూర్తి చేయాలికదా. చెయ్యాలంటే క్రీస్తు ఏమి చేయయ్యమన్నారని గ్రహిస్తే... సర్వలోకానికి వెళ్ళి సువార్త చెయ్యమన్నారు. అందువల్ల మన బ్రతుకుకాలంలో క్రీస్తుసువార్త మనకందుబాటు లోనున్న ప్రాంతాల్లో ప్రకటించాలి. అందులో భాగవే అనాథలను విధవరాండ్రను ఆదరించుట. దేశాధికారులను నాయకులను గౌరవించుట. దేశసార్వభౌమత్వాన్ని కాపాడుట. దేశాభివృద్ధిలో పాలుపంచుకొనుట. తద్వారానే క్రైస్తవులకున్న ప్రేమను లోకానికి కనబర్చగలం. అట్టి ప్రేమ మనకు కేవలం యేసుక్రీస్తును నమ్మి అనుసరించుటవల్ల మాత్రమే లభించిందని లోకానికి సాక్ష్యంగా కన్పడాలి. అలాగే మన జీవితం సాగాలి. మనం లోకంలో క్రీస్తుకు సాక్షులం. మన కుంటుం బాలతో సహాదేవుని మహిమ పరచాలి. అటువంటి ప్రేమ మనం కుటుంబాలతో సహా కలిగివుంటే మనవేమి అడిగినను మనయందు మహిమ పొందుటకు ఆయన నెరవేర్చును. మన తప్పులను అనుక్షణం క్షమిస్తూ సరిచేస్తూ మనల్ని లోకానికి ఘనంగా చూపే దేవున్నే మనం కలిగున్నాం. మనమలా జీవిస్తూ ప్రార్థిద్దాం! ఆ ప్రార్థనకు జవాబు వెంటనే పొందుదాం!! మా కొరకు ప్రార్థించండి! అని ఎదుటివారిని అడిగినవారు వారి కొరకు ప్రార్థిస్తున్నారా అన్నది ఎవరికి వారు చూసుకోవాలి. ప్రార్థించమన్నప్పుడు వారు కొన్ని అక్కరలు చెబుతారు. వారికోసం ఎదుటివారు ప్రార్థిస్తే వారి అక్కరలు తీరుతాయని నమ్మకం. వారి అక్కరలు తీరి వారు అన్ని విధాలా అభివృద్ధి పొందితే వారి కోసం ప్రార్థించినవారు గుర్తుండటారా అన్నదీ ఓ ప్రశ్నే. క్రైస్తవులలా ఉండరాదు. ఒకరి బాగుకోసం ఇకరు 'మనస్ఫూర్తిగా' ప్రార్థించువారే క్రీస్తు మనసెరిగినవారు. అపుడే మన బ్రతుకుల్లో దైవశక్తితో అద్భుతాలు చూస్తాం. అనేకులకు కనబర్చుతాం. అందరము సమృద్ధిగా ఉంటూ ఏకాత్మ కలిగినవారమవుతాం. ప్రార్థనలవల్ల మనకు ఏమి లభించినా అది ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించుటకు ఉపయోగించాలి. అపుడే మనము, మనకుటుంబాలు బహు ఆశీర్వాదానికి లోనై 'మహిమ' పరచబడతాయి. అట్టి ఆశీర్వాదం పొందుటకైనా మన కున్నదాంట్లోనే 'ప్రభువు వాక్యముశీఘ్రముగా వ్యాపించుటకు సహకరిద్దాం. దేవుని లేఖనాన్ని నెరవేరుద్దాం.' ఇందుకోసం ప్రార్థించాలి....

**★ తుదకు సహోదరులారా! మీలో జరుగుచున్న ప్రకారము ప్రభువు వాక్యము శీఘ్రముగా వ్యాపించి మహిమ పరచబడు నిమిత్తమును మేము మూర్ఖులైన దుష్టమనుష్యుల చేతిలో నుండి తప్పింపబడు నిమిత్తమును మాకొరకు ప్రార్థించుడి. ★ మీరు సంపూర్ణులు కావలెననియే ప్రార్థించుచున్నాము**

# ఆజ్ఞాధికార సదస్సు




**అక్టోబర్ 22,23, మల్కాపురం, విశాఖ :** స్నేహా మెమోరియల్ మినిస్ట్రీస్ తరపున స్థానిక గుడ్ షెపర్డ్ లూథరన్ చర్చిలో 'స్త్రీల కొరకు గొప్ప ఆజ్ఞాధికార సదస్సు' జరిగింది. శ్రీమతి డా.విజయా చిత్రాంజన్ సభలను తమ సంస్థ తరపున పర్యవేక్షించారు. శ్రీమతి బిందు విక్టర్ చౌదరి, (స్టార్‌ఫిష్ అలైన్ మినిస్ట్రీస్, మధ్యప్రదేశ్) బోధకులుగా వచ్చారు. స్త్రీల ఉజ్జీవం కొరకు ఆ రెండు రోజులు బలమైన ప్రసంగాలు చేసారు. స్త్రీలు బలపడేందుకు శ్రీమతి బిందు విక్టర్ చౌదరి తన పరిచర్యల్లో ఎంతో శ్రమిస్తారన్న సాక్ష్యం కలిగున్నారు. అందుకు తగ్గట్లే గాజువాక పారిశ్రామిక వాడల్లో రెవ.డా.విజయా చిత్రాంజన్ కూడా కృషి చేస్తుంటారు. శ్రీమతి సరోజినీ దేవదాస్‌వంటి క్రైస్తవ స్త్రీ నాయకులు ఈ సభల్లో పాల్గొన్నారు. అందర్నీ బలపరచారు. తమ ప్రార్థనలు, పలుకులతో స్త్రీలకు ఆదరణ కలిగించారు. శ్రీమతి డా.విజయా చిత్రాంజన్ ఆరోగ్యం సభలు జరిపేందుకు ఏమాత్రం అనుకూలించక పోయినా ప్రభువు కృపతో నిర్వర్తించారని సంతోషంతో స్త్రీలు చెప్పుకున్నారు. గత కొన్నేండ్లగా శ్రీమతి విజయా చిత్రాంజన్ ఆరోగ్య పరిస్థితి ఏమాత్రం బాగోలేదన్నది ఆ ప్రాంతాన అందరికీ తెల్సిందే. అయినా సరే, ఆమె నిరంతరం ప్రయాణాలతో సేవకులతో సహవాసంగా ఉంటూ బలపరుస్తుంటారు. అందుకామె భర్త చిత్రాంజన్ సహకారం ఎంతైనా ఉందని ఆమె నెరిగిన వారు సాక్ష్యమిస్తుంటారు. రాబోవు రోజుల్లో శ్రీమతి డా.విజయా చిత్రాంజన్ దంపతులు ప్రభువు సేవ మరింత బలంగా జరపాలని కోరుకుంటున్నారు ఆమె ప్రేమను రుచి చూచిన ఆ ప్రాంతీయులు.




# తెలుసుకుందాం!

★ జ్ఞానుల పెదవులు తెలివిని వెదజల్లును



➤ అతి చిన్న షార్క్ డ్వార్ఫ్ లాంటర్న్. దీని పొడవు ఏడు అంగుళాలు. అతి పెద్దది వేల్. దీని పొడవు... యాభై అడుగులు.



➤ గుండె నిమిషానికి 70-80 సార్లు కొట్టుకుంటుంది. ఈ లెక్కన రోజుకు సుమారు లక్షసార్లు లబ్‌డబ్ అంటుంది. మొత్తం మనిషి జీవితకాలంలో అది మూడు వందల కోట్ల సార్లు కొట్టుకుంటుందట!


➤ పిరమిడ్స్ అంటే ఠక్కున గర్తొచ్చేది ఈజిప్తు. కాని ఈజిప్టు కంటే కూడా సూడాన్‌లో ఎక్కువ (223) పిరమిడ్స్ ఉన్నాయి.



➤ మన శరీరంలో చర్మం అత్యంత పల్చగా ఉండే చోటు కనురెప్పలు. అంగుళంలో వెయ్యోవంతు మందం మాత్రమే ఉంటుంది. అత్యంత దళసరి చర్మం(అంగుళంలో ఐదోవంతు) ఉండే చోటు వీపు భాగం.

➤ ఈము పక్షులు వెనక్కి నడవలేవు.

➤ రష్‌మోర్ పర్వతాలపై అమెరికా అధ్యక్షుల ప్రతిమలను చెక్కడానికి పద్నాలుగు సంవత్సరాలు పట్టింది. 9,90,000 డాలర్లు ఖర్చయింది.



➤ ప్రపంచంలో రెండో పెద్ద రాజ్యాంగం అమెరికాలోని లూసియానా రాష్ట్రానిది.

➤ ఆవుల స్వేదగ్రంథులు వాటి ముక్కులో ఉంటాయి.

➤అక్టోపస్ కనుపాప దీర్ఘచతురస్రాకారంలో ఉంటుంది.

➤ మానవ శరీరంపై ఉండే సూక్ష్మజీవుల బరువు మనిషి బరువులో 0.01 శాతం ఉంటుంది.

➤ వెదురు మొక్కలు రోజుకు 36 అంగుళాల చొప్పున పెరుగుతాయి.

➤ జిరాఫీలకు స్వరతంత్రులు ఉండవు.

➤ ప్రపంచంలో ఎక్కువ మందికి తెలిసిన (పాపులర్) పండు టొమాటో. తర్వాతి స్థానం అరటిపండుది.


➤ ఒక కిలో తేనెను సేకరించడానికి పట్టులోని తేనెటీగలన్నీ కలిసి కనీసం నలభైలక్షల పువ్వుల మీద వాలతాయి. అందుకోసం అవి తిరిగేదూరం భూమి చుట్టు కొలతకు నాలుగు రెట్లు ఉంటుంది.



➤ కాంక్రీట్‌ను మొదటిసారి ఉపయోగించింది రోమన్లు.



# విశాఖలో 'పాస్టర్స్ డే'





ప్రసంగించిన విదేశీ మిషనరీ & తర్జుమా చేసిన రెవ. వరప్రసాద్



బిషప్ ఎం.ఎ.పాల్



బిషప్ కె.ఆర్.సింగ్



రెవ. భాస్కర రాజు



రెవ. విన్సెంట్ జకర్యా



పాస్టర్ ఎ.రవిబాబు



రెవ. జార్జిబాబు



**విశాఖ, నవంబర్ 1 :** స్థానిక పెంతెకోస్తు చర్చిలో 'పాస్టర్స్ డే' జరిపారు. రెవ.విన్సెంట్ జకర్యా కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. ఆద్యంతం క్రమంలో జరిపారు. బిషప్.ఎం.ఎ.పాల్ గ్రీటింగ్స్ చెబుతూ వాక్యమందించారు. వాక్యం బోధించేందుకు విదేశీ మిషనరీ వచ్చారు. రెవ.వరప్రసాద్ (బిషప్ ఎం.ఎ.పాల్ అల్లుడు) తెలుగులో తర్జుమా చేసారు. విశాఖ నాయకులు బిషప్ కె.ఆర్.సింగ్ తన పలుకుల్లో గ్రీటింగ్స్ మరియు వాక్యాన్ని హత్తుకొనేట్లు బోధించారు. ఈ మధ్యే దివంగతుడైన పాస్టర్ కుటుంబానికి, మరో వృద్ధకాపరి దంపతులకు ఫెలోషిప్ తరపున చెరో పదివేల రూపాయలు సహాయమందించారు. కార్యక్రమంలో గాజువాక క్రైస్తవ నాయకులు రెవ.అద్దెపల్లి రవిబాబు, విశాఖ క్రైస్తవనాయకులు రెవ.జార్జిబాబు, భీమిలి క్రైస్తవ నాయకులు రెవ.ప్రశాంత్ కుమార్ తదితరులు పాల్గొన్నారు. (బిషప్.కె.ఆర్.సింగ్ నాడు అందించిన బోధ తదుపరి 'క్రైస్తవనాడు'ల్లో చదవండి)

*సహో॥యం.విజయకుమార్ (జహీరాబాద్, మెదక్) రచించిన*

**స్పృహ తప్పినలోకం**

డిసెంబర్ 'క్రైస్తవనాడు' పాఠకులకు ప్రత్యేకం.





## 14-11-12న గాజువాకలో జరిగిన రెండు వివాహాలు!







బ్రదర్ సురేష్, రాజేశ్వరి వివాహం షిప్‌యార్డు కోలనీ బాలకృష్ణ కళ్యాణమండపంలో జరిగింది. ముఖ్య ప్రసంగీకులు బిషప్ ఎం.మోహన్‌రావు వివాహకర్తగా వి. స్టీవెన్ ఆహ్వానించబడ్డారు.



బ్రదర్ జీవన్, జయల వివాహం గాజువాక మన్నా చర్చ్‌లో జరిగింది. వివాహకర్తగా ప్రొ.పి. శామ్‌కుమార్, ముఖ్య ప్రసంగానికి డా. సిహెచ్ అర్జునరావు, రెవ. పి. పీటర్, రెవ. ఎన్. మోజెస్, పాస్టర్ ఎ. రవిబాబు, రెవ.జాన్ సమర్పణ రాజు ఆహ్వానించబడినవారిలో ఉన్నారు.

# చారిత్రాత్మక సత్యం - మేష శిలాఫలకం



డా.జి.ప్రకాశ్ బాబు
చరిత్ర మరియు పురావస్తు శాఖ,
ఆంధ్రాయూనివర్సిటీ, విశాఖపట్నం.

బైబిలు కేవలం ఆధ్యాత్మిక గ్రంథమే కాదు. చారిత్రక గ్రంథమని చరిత్రకారులు, పురాతత్వ శాస్త్రవేత్తలు కూడా ఒప్పుకుంటున్నారు. అనేక చారిత్రక డాక్యుమెంట్లకంటే బైబిల్ గ్రథమే నిర్ధిష్టంగా ఉంటుందని పాశ్చాత్యదేశాల శాస్త్రవేత్తలు చెబుతున్నారు. ఇందుకు అనేక ఋజువులు దొరుకుతున్నాయి. పురాతత్వ పరిశోధనలకు బైబిల్ గ్రంథాన్ని ఆధారంగా ఉపయోగించే వారు కూడా లేకపోలేదు. బైబిల్లో పేర్కొన్న అనేక చారిత్రక సంఘటనలకు నేడు పలు ఆధారాలు లభిస్తున్నాయి. అందులో పేర్కొన్న పేర్లకు సంబంధించిన ఋజువులు కూడా లభ్యమవుతున్నాయని స్మిత్సోనియన్ డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆంత్రోపాలజీ వెల్లడించింది. 'ఎ సైంటిఫిక్ ఇన్వెస్టిగేషన్ ఆఫ్ ఓల్డ్ టెస్టమెంట్' పుస్తకాన్ని రచించిన ఆర్.డి.విల్సన్ కూడా బైబిల్లో ప్రస్తావించిన 10 దేశాలకు చెందిన 29 మంది రాజుల పేర్లు యథాతథంగా చారిత్రక ఆధారాలతో సహా లభ్యమైనట్లు తెలిపారు. పాత నిబంధనకు సంబంధించిన వివరణాత్మకమైన రుజువును తెలిపే శిలాఫలకం ఒకటి 1868లో జోర్డాన్‌లో బయటపడింది. మేషా శిలాఫలకంగా ప్రసిద్ధిగాంచింది. దీనినే మోయాబు శిల అని కూడా అంటారు.

మోయాబుల రాజైన మేషా మృత సముద్రానికి తూర్పువైపున (అనగా నేటి జోర్డాన్‌దేశంలో) పరిపాలించాడు. ఇతని గురించి పాతనిబంధనలోని రాజులు - రెండవ గ్రంథం మూడవ అధ్యాయంలో వివరంగా ఉంది. క్రీ.పూ.849 వరకు ఇతడు ఇశ్రాయేలు రాజైన అహాబునకు కప్పము చెల్లించినట్లు, అహాబు మరణం తరువాత ఇశ్రాయేలుపై తిరుగుబాటు చేసినట్లు బైబిల్లో ఉంది.

మోయాబు రాజైన మేషా అనేకమైన మందలు గలవాడై లక్ష గొర్రెపిల్లలను, బొచ్చుగల లక్ష గొర్రెపొట్టేళ్లను ఇశ్రాయేలు రాజునకు పన్నుగా ఇచ్చుచుండువాడు. అయితే అహాబు మరణమైన తరువాత మోయాబు రాజు ఇశ్రాయేలు రాజు మీద తిరుగుబాటు చేయగా యెహోరాము షోమ్రోనులో నుండి బయలుదేరి ఇశ్రాయేలు వారినందరిని సమకూర్చెను. యూదా రాజైన యెహోషాపాతునకు వర్తమానము పంపి మోయాబు రాజు నామీద తిరుగుబాటు చేసియున్నాడు, నీవు వచ్చి నాతోకూడా మోయాబీయులతో యుద్ధము చేసెదవా అని యడుగగా, అతడు - నేను నీ వాడనైయున్నాను, నా జనులు నీ జనులే, నా గుర్రములు నీ గుర్రములే, నేను బయలుదేరి వచ్చెదనని ప్రత్యుత్తరమిచ్చెను.

ఇశ్రాయేలు రాజును యూదా రాజును ఏదోము రాజును బయలుదేరి యేడు దినములు చుట్టు తిరిగిన తరువాత, వారితో కూడనున్న దండువారికిని పశువులకు నీళ్లు లేకపోయెను. అప్పుడు ముగ్గురు రాజులు ఎలీషాను యెహోవా ఆజ్ఞ ఏమని అడుగగా, ఎలీషా ఇట్లనెను - యెహోవా సెలవిచ్చినదేమనగా - గాలియే గాని వర్షమే గాని రాకపోయినను, మీరును మీ మందలును మీ పశువులును త్రాగుటకు ఈ లోయ నీళ్లతో నిండును. ఇది యెహోవా దృష్టికి అల్పమే, ఆయన మోయాబీయులను మీ చేతికి అప్పగించును. మీరు ప్రాకారములు గల ప్రతి పట్టణమును రమ్యమైన ప్రతిపట్టణమును కొల్లబెట్టి మంచి చెట్లనెల్ల నరికి, నీళ్ల బావులన్నింటిని పూడ్చి, సమస్తమైన మంచి భూములను రాళ్లతో నెరపివేయుదురనెను. ఉదయనైవేద్యము అర్పించు సమయమందు నీళ్లు ఎదోము మార్గమున రాగా దేశము నీళ్లతో నిండెను. తమతో యుద్ధము చేయుటకు రాజులు వచ్చియున్నారని మోయాబీయులు విని, అల్పులనేమి ఘనులనేమి ఆయుధములు ధరించుకొనగల వారినందరిని సమకూర్చుకొని దేశపు సరిహద్దునందు నిలిచిరి. ఉదయమందు వీరు లేచినప్పుడు సూర్యుడు నీళ్లమీద ప్రకాశింపగా, అవతలి నీళ్లు మోయాబీయులకు రక్తమువలె కనబడెను గనుక వారు అది రక్తము సుమా, రాజులు ఒకరినొకరు హతము చేసికొని నిజముగా హతులైరి. మోయాబీయులారా, దోపుడు సొమ్ము పట్టుకొందము రండని చెప్పుకొనిరి. వారు ఇశ్రాయేలీయులు లేచి వారిని హతము చేయుచుండిరి గనుక మోయాబీయులు వారి దేశములో చొరబడి, మోయాబీయులను హతము చేసిరి. మరియు వారు పట్టణములను పడగొట్టి సమస్తమైన మంచి భూభాగముల మీదను తలయొక రాయివేసి నింపి, నీళ్ల బావులన్నిటిని పూడ్చి, మంచి చెట్లన్నిటిని నరికివేసిరి. కీర్హరెశెతు పట్టణమును మాత్రము వారు విడిచిపెట్టిరి గనుక దాని ప్రాకారము నిలిచియుండెను. వడిసెలలు విసరువారు దాని చుట్టుకొని రాళ్ళువిసరుచు వచ్చిరి. మోయాబు రాజు యుద్ధము బహు కఠినముగా జరుగుట చూచి కత్తిదూయు ఏడువందల మందిని ఏర్పరచుకొని, ఏదోము రాజునొద్దకు తీసికొని పోవుటకు యత్నించెను గాని అది వారి వలన కాకపోయెను. అప్పుడతడు తనకు మారుగా ఏలవలసిన తన జ్యేష్టకుమారుని తీసికొని, పట్టణపు ప్రాకారము మీద దహనబలిగా అర్పింపగా, ఇశ్రాయేలీయులు వారి మీదికి కోపము బహుగా వచ్చెను గనుక వారు అతనిని విడిచి తమ దేశమునకు మరలిపోయింది (2రాజులు 3అధ్యాయం).

ఇంతటితో బైబిల్లో మేషా ప్రస్తావన ముగుస్తుంది. 1868ఆగస్టులో జర్మనీకి చెందిన రెవ.ఎఫ్.ఎ.క్లీన్ జోర్డాన్‌లోని ధిబాన్‌లో క్రీ.పూ.830సం॥ నాటి శిలాఫలకాన్ని కనుగొనకపోతే మేషాకు సంబంధించిన వివరాలు ఎక్కువగా తెలిసేవి కావు. రెవ.ఎఫ్.ఎ.క్లీన్ కనుగొన్న ఈ శిలాఫలకంలో ఇశ్రాయేలీయులు తన కుమారుని దహనబలిని చూసి భీతిచెంది వెనుదిరిగి పోవడాన్ని మేషా తన విజయంగా చిత్రీకరిస్తూ క్రీ.పూ.830లో ధిబాన్‌లోని ఒక దేవాలయం వద్ద ఈ శిలాఫలకాన్ని ఏర్పాటు చేశాడు. కీమోషు దేవత తనకు విజయాన్ని చేకూర్చిపెట్టినట్లు 34వరుసలు గల ఈ శిలాఫలకంలో పేర్కొన్నడు. ఈ శిలాఫలకంలో పొందుపరచిన దాని ప్రకారం కీమోషు దేవత మోయాబీయులు చేసిన పాపాలకు ప్రతిఫలంగా చాలా సంవత్సరాల పాటు ఇశ్రాయేలు రాజైన జిమ్రి, అతని అనుచరులు మోయాబులో అనేక ప్రాంతాలను ఆక్రమించుకుని, వాటిని మన కోటలుగా మలుచుకున్నట్లు, దీనితో కీమోషు దేవత మరలా మేషాను కరుణించి, ఇశ్రాయేలీయులను ఓడించినట్లు మేషా పేర్కొన్నాడు. అంతేకాదు ఇశ్రాయేలు ఖైదీలచేత కీమోషు దేవత గుడిని బాగు చేయించినట్లు కూడా ఇందులో చెక్కబడి ఉంది. చరిత్రలో కూడా మేషా ఇశ్రాయేలీయులపై తిరుగుబాటు చేసినట్లు ఆధారాలు లభ్యమవుతున్నాయి. క్రీ.పూ. 830లో మేషా ధిబాన్ వద్ద శిలాఫలకం 2రాజులు 3వ అధ్యాయంలో జరిగిన దానిని నిర్ధారిస్తుంది. అంతేకాదు అతను ప్రస్తావించిన జిమ్రీ వంశస్థుల జీవిత చరిత్ర కూడా వాస్తవమేనని ఈ శిలాఫలకం ద్వారా రూఢి అవుతుంది. అలాగే జిమ్రీ వంశస్థులను యెహూ తుదముట్టించినట్లు కూడా పాత నిబంధన 2రాజులు 9వ అధ్యాయంలో ఉంది. ఆ శిలాఫలకం దీనిని కూడా రుజువు చేసింది.

వాస్తవానికి ఇశ్రాయేలుకు పొరుగున ఉన్న దేశాల వారు ఇశ్రాయేలీయుల మతాచారాలను సాంప్రదాయాలను ఆచరించేవారు. మోయాబీయులు అబ్రాహాము సోదరుని కుమారుడైన లోతుకు అతని మొదటి కుమార్తె ద్వారా కలిగిన మోయాబు వంశస్థులైనందున ఇశ్రాయేలీయుల మత సాంప్రదాయాలను కొన్నింటిని ఆచరించి ఉండవచ్చు. సంయుక్త, విభక్త రాజ్యాల కాలంలో ఇశ్రాయేలీయులలో కీమోషు, మొలెకు వంటి దేవతల విగ్రహారాధన అధికంగా ఉండేదని బైబిల్ ద్వారా తెలుస్తుంది. మేషా శిలాఫలకం అటువంటి విగ్రహారాధనకు కూడా ఋజువుగా నిలుస్తుంది. పాలియో హిబ్రూ (Paleo-Hebrew) లిపిలో నల్లటి బాసాల్ట్ శిలపై ఈ శిలాఫలకాన్ని చెక్కించారు. ఈ లిపి క్రీ.పూ.5వ శతాబ్దం వరకు వాడుకలో ఉంది. తరువాత హిబ్రూను ఆరామిక్‌లో రాయడం వాడుకలోకి వచ్చింది.

# విశ్వాసుల, సేవకుల సొమ్ములతో పబ్బంగడుపుకుంటున్న బైబిల్ కాలేజీలు!

## డాక్టర్.. డాక్టర్.. డాక్టర్.. దీనికి అంతేలేకుండా పోతోంది!

★ 'పరిపూర్ణుల' మధ్య జ్ఞానమును బోధించుచున్నాము.

లోకజ్ఞానము పరిపూర్ణమా? కానప్పుడు బైబిలు ఎందుకు ఆ జ్ఞానాన్ని ఎరిగిన వారిని 'పరిపూర్ణులు' అంది? దీనికి జవాబు?

### జ్ఞానం బోధిస్తున్నదెక్కడో మనలో ఎరిగిన వారెందరు?!

❑ ఎరిగితే తమ పేరుకు ముందు 'డాక్టర్' అని చూపుకుంటారా, చెప్పుకుంటారా?

❑ దాన్నే గొప్పలా భావిస్తారా? దాన్ని బట్టి లోకాతిశయం కనబరుస్తారా?

❑ క్రైస్తవులవల్లే లోకంలో 'డాక్టర్లు' ఎక్కువకాలేదా?

❑ 'డాక్టరేట్' అన్నది కొనుక్కుంటే వచ్చేదిగా, అవిచ్చేవారనేకులకు ధనం సంపాదించే సాధనంగా మారుట కడుశోచనీయం కాదా?

❑ యేసుక్రీస్తు చేసినట్లు ఈ లోకాన సేవ జరిగించుటకు అవి అవసరమా? మరెందుకు మనలో అనేకులకు ఈ అతిశయాలు, ఆడంబరాలు?

❑ లోకంలో 'డాక్టరేట్'కున్న పరువును మంటగలుపుటలో క్రైస్తవులుండుట కడుశోచనీయం కాదా? అలాంటి వారసలు క్రైస్తవులేనా? ఆలోచించాలి.

❑ లోకాన ఓ యూనివర్సిటీ ద్వారా లోకజ్ఞానానికి సంబంధించి 'ఓ అంశం' పై డాక్టరేట్ పొందాలంటే ఎంత కష్టతరమో 'పనికిమాలిన డాక్టరేట్లు' కొనుక్కుంటున్న, క్రైస్తవులన్పించుకొంటున్న వారికి తెలుసా?

❑ క్రైస్తవులన్పించుకొంటున్న వారు పొందే 'డాక్టరేట్ల'కు విలువుందా?

పనికి మాలినబైబిల్ కాలేజీలు, యూనివర్సిటీలు ఇచ్చే డిగ్రీలయందు అతిశయపడుట కడుశోచనీయం. వాటికై వెంపర్లాడుట వల్ల అవినడిపేవారు లోకాన ధనవంతులుగా మారిపోతూ ఆస్తులు పోగేసుకుంటున్నారన్న సంగతి గ్రహించేవారెందరు? తదితర సంచలనాత్మక ప్రశ్నలపై బ్రదర్ వైకెయార్ విశ్లేషనాత్మక రచన త్వరలో....

(ఈ ముందస్తు ప్రకటన గత పేపర్లో ఇచ్చిందే. కొద్దిపాటి మార్పులతో మరోసారి ఇచ్చాం. గమనించగలరు.)

**లోకోక్తులు**

➤ వాయువు, నీరు, వెలుగువలే విజ్ఞానం కూడా అందరికీ అందు బాటులో ఉండేలా ప్రతి ఒక్కరూ తనవంతు సహకారం అందిచాలి. - చిలకమర్తి.

➤ మితిమీరిన ఆశలకు పోయేవారే ఎక్కువగా మోసాలకు గురవుతారు. - అరిస్టాటిల్.

'క్రైస్తవనాడు' యథార్థ వ్రాతలకు పెట్టింది పేరంటూ మమ్మల్నెంతో ప్రోత్సహిస్తూ, మాకోసం ప్రార్థిస్తున్న అశేష పాఠకులకు, క్రైస్తవ నాయకులకు, కాపర్లకు మా కృతజ్ఞతాపూర్వక వందనాలు. క్రీస్తులో మాకట్టి ఘనత, మహిమను దినదినానికి పెంపొరజేస్తున్న మన తండ్రియైన 'దేవునికి స్తోత్రము' చెల్లిస్తున్నాం.
–'క్రైస్తవనాడు' ఫ్యామిలీ

గమనిక : మునుపటి 'క్రైస్తవనాడు' సెప్టెంబర్ 16-30 & అక్టోబర్ 1-15 పేపరు పాఠకులకు ఆలస్యంగా అందుతున్నట్లు తెలిసింది. విశాఖ ఆర్.ఎం.ఎస్. సర్వీస్‌లో ఏర్పడిన పరిస్థితులే అందుకు కారణం. ఇప్పటికీ అందనివారుంటే తక్షణం మాకు తెలిపితే పంపగలం. పాఠకులు ఎప్పటివలే సహకరించాలని కోరుతున్నాం.

సమయాభావంవల్ల అక్టోబర్ 16-31 చేయలేకపోయాం. పక్షానికి 8పేజీల చొప్పున ఈ 7వ సంవత్సరాన అనగా వచ్చే ఆగస్టు మొదటి పేపర్లోగానే పేజీల లెక్కన 'క్రైస్తవనాడు' పాఠకులకు ఏ లోటూ లేకుండేట్లు ప్రయత్నిస్తాం. మా కొరకు ప్రార్థించుడి. - ఎడిటర్

# సికింద్రాబాద్‌లో డా.పి.జె.స్టీఫెన్ పాల్ బోధలు!



**అక్టోబర్ 21, సికింద్రాబాద్ :** సికింద్రాబాద్‌కు దగ్గర్లోగల మడ్‌ఫోర్డ్ ప్రాంతంలో... జూబ్లీ బస్టాండ్‌కు ఎదురుగా డా. పి.జె.స్టీఫెన్ పాల్ ప్రతి ఆదివారం బోధిస్తున్నారు. జంటనగర వాసులకు ఇదో మంచి అవకాశమంటున్నారు కాపర్లు. టివిల్లో ఆయన బోధలు వింటున్న జంటనగర వాసులు ఇప్పుడు ఆయన నేరుగా చూసే అవకాశముంది. ప్రసంగాలు వినే సమయమూ లభించింది. సద్వినియోగం చేసుకొనుట వారి చేతుల్లోనే ఉందని అక్కడి కాపర్లు అభిప్రాయపడుతున్నారు. ముందు ముందు డా.పి.జె.యస్.పాల్ పరిచర్యలు ఆ ప్రాంతంలో ఏ విధంగా సాగనున్నాయో, జంటనగర వాసులెంతగా సద్వినియోగం చేసుకోనున్నారో చూడాల్సిందే.





**బైబిలుపై అనేకులకున్న సందేహాలను, ప్రశ్నలను పటాపంచలుగావించే.....దుర్బోధకులకు చెక్ పెట్టే....?!**

**అనేక మర్మగర్భ వాక్య సారాంశాలు సులువుగా నేర్పే...**

# 'దేవుని జ్ఞానము చెప్పినదేమనగా'

# ప్రార్థనంటూ చిత్ర విచిత్రాలు

❑ **పేరుకే ప్రార్థన.. అందంతా దుర్లాభాపేక్షే!**

## సంపూర్ణ రాత్రి ప్రార్థన

సంపూర్ణ రాత్రి ప్రార్థన ఎందుకోసం? ఎవరికోసమో వారికే తెలియదు. అడిగితే, ఆమాత్రం తెలీదా? సంఘమేలుకోసం, విశ్వాసుల అభివృద్ధికోసమంటూ చెప్పడానికి సంకోచించరు. దానివల్ల సంఘానికెంత మేలు కల్గుతుందో తర్వాతి సంగతి. ముందుగా విశ్వాసులు అనేక చోట్ల చాలా ఇబ్బందుల నెదుర్కొంటున్నారు. కూలి నాలి చేసుకొనే విశ్వాసులు మరునాడు తమ పనులకు వెళ్లలేరు. నిద్రలేమితో శరీరానికి అనేక రుగ్మతలూ కలుగుతాయి. సేవకులు మాత్రం మరునాడు హాయిగా విశ్రాంతి తీసుకునే వెసులుబాటు కలిగుంటారు. విశ్రాంతి తీసుకుంటారు కూడా. సంపూర్ణ రాత్రి ప్రార్థనలతో ఎటొచ్చీ విశ్వాసులకే చిక్కులు. నెలంతా ప్రార్థించేందుకు అవకాశంలేనట్లు ఓ రోజు 'రాత్రంతా' నిద్రపోక చేసేది ఎంటో దానివల్ల ఎవరికి ఏమేలు కలుగుతుందో కచ్చితంగా ఎవరూ చెప్పలేరు. విశ్వాసులకు ప్రతి దినం వీలు చిక్కినప్పుడల్లా ప్రార్థన చేయుట, బైబిలు చదువుటలోగల విశిష్టతను తెలిపితే అందరికీ మేలు కదా! అది చేయక రాత్రంతా కొన్నిచోట్ల గోలగోలగా ప్రార్థన పేరట అరుస్తుంటారు. తద్వారా ఆయా ప్రాంతాల్లో అనేకులకు ఇబ్బందులేర్పడుట, గొడవలు జరుగుటా వింటుంటాం. యేసు మనల్ని చేయమన్నది అలాగేనా? ఆలోచించాలి.

బైబిల్లో అపోస్తలులైనా, క్రీస్తునంగీకరించిన శిష్యులైనా, క్రైస్తవులనబడిరి అని వ్రాయబడిన వారైనా వాడుకచొప్పున రాత్రంతా 'ప్రార్థన' పేరట కూడుకొన్నట్లుగాని, నెలకో, వారానికో లేక సంవత్సరానికో ఓ సారి 'క్రమం తప్పక' కూడుకొన్నట్లుగా గాని వ్రాయబడిందా? ఆలోచించాలి! మరెందుకు ఈ సంపూర్ణ రాత్రి ప్రార్థనల పేరట జరుగుతున్న 'అసంపూర్ణ రాత్రి' ప్రార్థనలు?! అసలు ఓ రాత్రంతా ప్రార్థన చేసేంత 'భయభక్తులు' అవి చేసే వారికున్నాయా అని ప్రశ్నించు వారూ గలరు. ప్రభువు సువార్త చేయమన్నారు. అది చేయక సంపూర్ణ రాత్రి ప్రార్థనంటూ వారికిష్టమైన అంశాలను జొప్పించి ప్రార్థించే ప్రార్థనలు ఏం ఫలితాలిస్తాయన్న వారూ లేకపోలేదు.

ప్రభువు రాత్రి వేళల్లో ప్రార్థనచేసారు.. పగలంతా సువార్త చెప్పారు. అనేకులను స్వస్థపరచారు. అలా వీరు చేయరు. వీరు పగలంతా నిద్రలేమితో బాధపడితే సువార్తను ఇంకేం ప్రకటిస్తారంటున్నారు బైబిల్లో పట్టున్నవారు. సువార్త ప్రకటించడానికి, బైబిల్లోగల సంగతులను ఎరిగి ధ్యానించుటకు రాత్రి పగలు శ్రమించాలి. అది దేవుని ఆజ్ఞయైయున్నదంటున్నారు. అది మాని, ప్రార్థన పేరిట ఇలా చేయుట బైబిలుకు వ్యతిరేకమంటున్నారు. రాత్రంతా ప్రార్థన అన్న పేరుపెట్టి సగం రాత్రి మాత్రమే ప్రార్థన అంటూ గడిపేసే వారూ ఉన్నారు. పూర్తి రాత్రి మేల్కొని ఉండేందుకు నానా అగచాట్లూ పడేవారున్నారు. ఓ ప్రక్క నిద్రను ఆపుకోలేక, మరో ప్రక్క కునకలేక ముప్పుతిప్పలు పడేవారెందరో! ప్రార్థన పేరట కూడుకొని పనికిమాలిన చర్చలు జరిపేవారూ లేకపోలేదు. ప్రార్థనకు రాని వారిని గురించి విపరీతార్థాలు తీసస్తూ మాట్లాడేవారూ ఆయా ప్రార్థనల్లో కన్పిస్తుంటారు.

అనేకచోట్ల 'సంపూర్ణ రాత్రి' పేరట జరిగే ప్రార్థనలు కేవలం ధనాపేక్షతోనే జరిగిస్తారన్న మాటలు వింటుంటాం. ప్రార్థించే రాత్రి కానుకల పేరట డబ్బు దండరు. దాని పేరున తర్వాతి దినాల్లో విశ్వాసులకు ఏదో జరిగిపోయిందని చెబుతూ దండేస్తుంటారు. మరికొందరు విదేశీయులకు ఆయా ఫోటోలు, వీడియోలు పంపుతూ వారి కోసమే రాత్రంతా ప్రార్థించామని చెబుతూ వారిని మోసగిస్తుంటారని చెప్పుకుంటుంటారు.

నిజంగా దేవుని సేవ చేయాలన్న ఆసక్తి ఉంటే బైబిలు చదివి దైవోద్దేశాలను మాత్రమే గ్రహించాలి. మనమేం చేస్తే మేలుకరంగా ఉంటామోనన్నది బైబిల్లో 'సంపూర్ణంగా' వ్రాయించారు దేవుడు. అది 'సంపూర్ణంగా' ఎరిగేందుకు రాత్రనక పగలనక శ్రమించాలి. ఆ మాటలే భావి జీవితానికి బాటలేస్తాయి. ఓ క్రమంలో నడుపుతాయి. లోకాన ఘనతనిస్తాయి. మనల్ని నిర్భీతితో జీవింపజేస్తాయి. లోకం మన గురించి చర్చించేట్లు చేస్తాయి. ఆ చర్చలే మనం చేసే మంచికి సాక్ష్యమిస్తాయి. క్రీస్తుకు 'సాక్షులను' చేస్తాయి. తద్వారా మనం దేవుని కుటుంబీకులంగా గుర్తించబడతాం. దేవుని కుటుంబీకులెలా జీవిస్తారో లోకానికి తేటతెల్లం చేయగలం. 'నరలోకం' నుంచి తుదకు 'పరలోకం' చేరగలం. అట్టి దేవుని కలిగున్నందుకు 'దేవునికి స్తోత్రము' చెబుతున్నా. బైబిల్లో మనకు అవసరమైనవన్నీ వ్రాయించారు దేవుడు. ఏది ఆయన మరవలేదు. మరుచుటకు ఆయన మతిమరపు వారు కారు. జాగ్రత్త సుమా! అందువల్ల ప్రతిదీ ఎలా చేయాలి, ఎందుకు చేయాలి, తద్వారా ఏమౌతుందన్నది బైబిల్లోగల దేవుని మాటలను పరిశోధించుట ద్వారా మాత్రమే తెలుస్తుంది. ఎవరో చేస్తున్నారని మీరేదీ చేయకండి. అలాగే ఎవరో ఏదో చెప్పారనీ చేయకండి. బైబిల్లో అలా ఉందో లేదోయని పరీక్షించండి. బైబిల్లో ఉన్నదాన్ని చదివి, గ్రహించిన తర్వాతే దాన్ని ఆచరణలో చూపండి. అప్పుడే దైవాశీర్వాదాలు పొందుట సులువు.

## కొండలపై 'జంటల' ప్రార్థన

కొండలెక్కి 'జంటలు జంటలు'గా ప్రార్థించే వారూ ఉన్నారు. ఆయా జంటలు, వారి ప్రవర్తనలపై ఆయా ప్రాంతాల వారే ఎన్నో అనుమానాలను వ్యక్త పరుస్తుంటారు. కొందరైతే జుగుప్సాకరంగా మాట్లాడు కొంటుంటారు. కొన్ని చోట్ల మూడేసి లేక ఐదేసి రోజులు కొండలపైనే ఉండిపోతారట. అందువల్ల ఆ జంటలపై ఆ పరిసర ప్రాంతీయుల్లో ఎన్నో అపోహలు, అపార్థాలు తలెత్తుతున్నాయి. ఇది చాలా బాధాకరం. దాన్ని బట్టి ఇతరులు చెడుగా మాట్లాడే అవకాశం ఇస్తే, వారి వల్ల ప్రభువు నామం దూషించబడుట లేదా? ఆలోచించాలి! అన్నేసి రోజులు 'జంటలు జంటలు'గా కొండలపై 'రాత్రీ పగలూ' ఉండి వారు ప్రార్థించేదేంటి? వారేం చేస్తుంటారు? ఇదేం చోద్యం? ప్రభువు అలా చేయమన్నారా? అని విశ్వాసులతోబాటు ఇతరులు ప్రశ్నించుటా వినగలం. కొన్ని చోట్ల ఆయా జంటలు సక్రమమైనవా లేక అక్రమమైనవా అనీ ప్రశ్నిస్తుంటారు. ఇది మరీ ధౌర్భాగ్యస్థితి. ఇలాంటి జాడ్యాలు సాతాను సంబంధీకులవేగాని ప్రభువుకు సంబంధించినవి కావంటున్నారు బైబిల్లో పట్టున్నవారు. ఇలా చేసే వారిని ఓ కంట కనిపెట్టాలన్న వారూ లేకపోలేదు. అప్పుడు వారు వీరికి మరోరకంగా పట్టుబడితే? యేసునామము మరెంత దూషించబడు తుందోనన్న భయం కలుగుతోందంటున్నారు. మీరు వ్రాసింది చదివిన తర్వాతైనా వారిలో మార్పు రావాలి. అదెంత వేగంగా జరిగితే వారికంత మంచిదంటున్నారు. ఇలాంటి అనేక విషయాలపై ఎందరో నాతో అనేకరకాలుగా చర్చించారు. పాఠకులూ! ఈ విషయాల్లో మీకేమైనా సందేహముంటే వీటిపై చర్చించేవారు మీ ప్రాంతంలోనే ఎందరో ఉండొచ్చు. కావాలంటే పరీక్షించండి. ఈ వివరణపై మరిన్ని ప్రశ్నలు మీకుంటే విశాఖలోగల ప్రధాన కార్యాలయానికి వ్రాయుట మరవొద్దు. మీ ప్రార్థనా సహకారాలే మాకోబలం. అందుకు 'దేవునికి స్తోత్రము'.




నేడు క్రైస్తవ సమాజంలో బోధలు, సంఘాల్లో జరుగుతున్న సంఘటనల ఆధారంగా అందరూ గ్రహించే విధంగా ఈ శీర్షిక ఉండనుంది. ఈ శీర్షికలో సన్నివేశాలు, పాత్రలను గురించి మీరు ఇదివరలో చూచి లేక వినుండొచ్చు. లేదా ఇకముందైనా మీకు ఆ అనుభవం కలగొచ్చు. ఏదేమైనా సత్యాన్ని అనగా వాక్యాన్ని తెలియజేయుటయే దీని ముఖ్యోద్దేశం. ఇక చదవండి... ఆశ్చర్యపోకతప్పరన్నది నా నమ్మకం. – బ్రదర్ వై.యల్.రవిరాజు

# సత్యాన్వేషకులు !

ఆదివారం..... సత్యాన్వేషకులు దగ్గర్లోనున్న చర్చికి బయల్దేరారు. చర్చి ప్రాంగణం ఎంతో అద్భుతంగా గోపురాన్ని తలపిస్తోంది. చర్చ్‌లో విశ్వాసులు వేల సంఖ్యలోనే ఉన్నారు. సత్యాన్వేషకులు లోపలకు ప్రవేశించి చివరి బెంచ్‌లో కూర్చున్నారు. అప్పటికింకా పాస్టర్‌గారు రాలేదు. పాటలు, ప్రార్థనలు సాగుతున్నాయి. సత్యాన్వేషకులు మాత్రం బైబిల్ చదువుకుంటున్నారు. ఈలోగా పాస్టర్‌గారు రానేవచ్చారు. సంఘ పెద్ద మైక్ పుచ్చుకొని... పాస్టర్‌గారు వచ్చారు. ఇప్పుడు ఆయన తన మాటలతో దేవుని అమూల్యమైన వాక్యాన్ని అందిస్తారని తన మాటలను ముగించి మైక్‌ని పాస్టర్‌గారి చేతికిచ్చాడు. పాస్టర్‌గారు లేచీ లేవగానే హల్లేలూయా అని గట్టిగా తన స్వరాన్ని విప్పాడు. వాక్యం చెప్పుట మొదలైందని గ్రహించి సత్యాన్వేషకులు వినుటకు సిద్ధపడ్డారు.

**పాస్టర్ ప్రసంగం :** దేవుడు గడిచిన వారంలో మిమ్మును క్షేమంగా ఉంచారని నమ్ముచున్నాను. దేవుని వాక్యం మీరు ఎప్పటివలే గ్రహించాలని ప్రార్థిస్తున్నాను. నిన్న రాత్రి నేను ప్రార్థిస్తుండగా ఒక వెలుగు నాకు ప్రత్యక్షమైంది. మొదట నేను భయపడ్డాను. గట్టిగా అందర్ని పిలవడానికి ప్రయత్నించాను. నా స్వరం నాకే వినపడలేదు. ఇంకా భయాక్రాంతుడినైనాను. ఈలోగా ఆ వెలుగు నుండి 'నా కుమారుడా భయపడవద్దు' అనే మాటలు వినబడ్డాయి. వెంటనే నా కళ్ళు తెరువబడ్డాయి. ఆ వెలుగు వేరెవరోకాదు నా ప్రభువేనని గ్రహించాను. ప్రభువా నన్ను క్షమించు అని వేడుకొని సాగిలపడ్డాను. ఆయన నాకు అనేక విషయాలను బోధించారు. తర్వాత ఆ వెలుగు మాయమైంది. నన్ను దేవుడు దర్శించినందుకు నేనెంతో ఆనందించాను. నన్ను దర్శించినట్లు మిమ్మును దర్శించారా? దర్శించకపోతే మీ జీవితం వ్యర్థమేనని చెప్పాడు. సత్యాన్వేషకులు ఉలిక్కిపడ్డారు. చేస్తున్న బోధ అసత్యమని గ్రహించారు. ఆరాధనానంతరం పాస్టరుగారు, సంఘపెద్దలు కూర్చొని మాట్లాడుకుంటున్న సమయంలో సత్యాన్వేషకులు పాస్టర్‌గారి దగ్గరకు వెళ్లారు..

**పాస్టర్‌గారు :** ప్రార్థన చేయాలా?

**సత్యాన్వేషకులు :** లేదండి! మీరు చెప్పిన వాక్యంలో చిన్న సందేహం వచ్చింది.

**పాస్టర్‌గారు :** ఏంటది?

**సత్యాన్వేషకులు :** మీరు నిజంగా దేవుని చూచారా?

**పాస్టర్‌గారు :** అవును, అదేంటి అలా అడిగారు?

**సత్యాన్వేషకులు :** మన ప్రభువైన యేసుక్రీస్తు తన శిష్యుడైన తోమాతో ఇలా అన్నారు.. 'నీవు నన్ను చూచి నమ్మితివి, చూడక నమ్మినవారు ధన్యులని అతనితో చెప్పెను'. ఈ మాటలనుబట్టి చూచి నమ్మినవారు ధన్యులు కారనేకదా అర్థం. మీరు దేవుని చూచానన్నారు కాబట్టి మీరు ధన్యులు కానట్టే. ధన్యులు కాని మీరు ధన్యులమైన మాకు వాక్యం చెప్పుట ఎంతవరకు సబబు!

**పాస్టర్‌గారు :** అవాక్కయ్యారు! కోపంతో... పౌలు కూడా చూచాడు కదా! అని అడిగారు.

**సత్యాన్వేషకులు :** ఆయన వెలుగు చూడగానే భయపడలేదు సరికదా కళ్లు రెండూ పోయాయి. మరి మీ సంగతేంటి?

పాస్టర్‌గారు బిత్తరపోయి తెల్లమొఖం పెట్టారు. ఏం మాట్లాడాలో తెలియక మౌనంగా ఉండిపోయారు. ఈ మాటలను విన్న సంఘపెద్దలు, సంఘస్తుల్లో అనేకులు సత్యాసత్యాలను గ్రహించారు. పాస్టర్ చెప్పిన మాటలు అసత్యాలని నిర్ధ్వందంగా అందరికీ తెలిపారు. ఇన్నాళ్లు ఇటువంటి అసత్యమైన మాటలు విన్నామా అని మనస్సులో నొచ్చుకున్నారు. తక్షణం ఆ పాస్టర్‌గార్ని తొలగించాలని సంఘ పెద్దలను కోరారు. ఆ పెద్దలు ఆ పాస్టర్‌గార్ని తొలగించారు.

**చదివిన సంఘటనలోవలే అసత్య బోధలు చేస్తున్న పాస్టర్లుగాని, బోధకులుగాని మీకు తారసపడొచ్చు. సత్యాన్ని ప్రేమించే వారిగా వారిని సరిచేయుట మన విధి. సరిచేసుకొని దేవునిలో ఎదుగుటయే వారికి శ్రేయస్కరం. అదే క్రైస్తవుల లక్షణం. ఈ శీర్షికపై మీ అభిప్రాయాలు, సూచనలు తెలపండి. అలాగే ఇటువంటి సంఘటనలు మీ దృష్టికి వస్తే మాకు తెలిపేందుకు సంకోచించకండి. అలాగే సత్యానికి సంబంధించిన పై విషయాల వంటివి మీకు తెలిస్తే మాకు వ్రాయుట మరువకండి. దాన్ని మీ ఫొటో, పేరుతోనే ప్రచురించగలం.**

### విశాఖ ట్రినిటీ లూథరన్ చర్చ్ ఆధ్వర్యంలో


# మతోద్ధారణ వేడుకలు




**అక్టోబర్ 31, విశాఖపట్నం :** స్థానిక ట్రినిటీ లూథరన్ చర్చి ఆధ్వర్యంలో మతోద్ధారణ వేడుకలు జరిగాయి. ఈ వేడుకల్లో సంఘ సభ్యులనేకులు పాల్గొన్నారు. రైట్ రెవ.డా.గోవాడ దైవాశీర్వాదం, (బిషప్ & డిప్యూటి మోడరేటర్ చర్చ్ ఆఫ్ సౌత్ ఇండియా) ముఖ్యప్రసంగీకునిగా వచ్చారు. ప్రసంగంలో రెవ.డా. మార్టిన్ లూథర్ గురించి చెప్పారు. 10-11-1483 నుంచి 18-02-1546 వరకు ఆయన జీవించిన కాలంలో సంఘాన్ని కట్టుటకు పడిన ప్రయాసలను గురించి గుర్తుచేసారు. సంఘ చైర్మన్ పి.రమేష్‌బాబు కార్యక్రమాన్ని జరిగించుటలో కృతకృత్యులయ్యారు. చైర్మన్‌గానున్న రెండు సంవత్సరాల్లో ఆయన అనేక కార్యక్రమాలు జరిపినట్లు సంఘస్థులు సాక్ష్యమిస్తుంటారు. చైర్మన్‌గా రెండేళ్ల పదవీకాలంలో చివరి దినాన కూడా ఇటువంటి కార్యక్రమాన్ని జరుపుటకు చొరవచూపిన ఆయన్ని ఎందరో అభినందించారు. అలాగే సంఘపెద్ద మరియు పదవ వార్డు మెంబరైన రెవ.వి.కుమార్ దాస్ కార్యక్రమాన్ని పర్యవేక్షించారు. మతోద్ధారణ వేడుకలు కార్యక్రమం దిగ్విజయమగుటలో ఆద్యంతం రెవ.వి.కుమార్ దాస్ పాత్రను సంఘస్థులు కొనియాడారు. మరిన్ని కార్యక్రమాలు సంఘం తరపున జరుపుటలో ఆయన మరింత బలంగా వాడబడాలని సంఘస్థులు కోరుతున్నారు.



సంఘ చైర్మన్
పి.రమేష్‌బాబు



పదవ వార్డు మెంబర్
రెవ.వి.కుమార్ దాస్



కార్యక్రమంలో పాల్గొన్న ప్రొ.అబ్రహాము, పాస్టర్ విల్సన్ బాబు, రెవ.వి.కుమార్ దాస్ తదితరులు.

# 'క్రైస్తవనాడు'

## వ్యక్తిగత విమర్శలు చేయదు!? ఆకాశరామన్న ఉత్తరాలు, పుస్తకాలు వ్రాయదు!?


(మా వినికిడిలో అక్కడక్కడ 'క్రైస్తవనాడు'పై వస్తున్న పనికిమాలిన వాదాలనుబట్టి ఈ వివరణ...)

దురుద్ధేశంతో వ్యక్తిగత విమర్శలు, ఆకాశరామన్న ఉత్తరాలు, పుస్తకాలు 'క్రైస్తవనాడు' చేయదు.. వ్రాయదు!? పేరు లేకుండా ఎవరు ఏం వ్రాసినా అవి ఆకాశరామన్నవి అనుట నా చిన్నప్పటినుంచి వింటున్నాను.అట్టి వాటికి ఏ విలువా ఉండదు. బైబిల్లో ప్రతి పుస్తకానికి పైన పేరుంటుంది. దేవుడే అలా వ్రాయిస్తే, ఆయన్నే మాదిరిగా చేసుకున్న 'క్రైస్తవనాడు' పేరు లేకుండా గానిలేక ఎవరి పేరునో పెట్టుకుని గాని ఏం వ్రాయదు. ఇది పాఠకులకు నేనిస్తున్న భరోసా. అలాగే 'క్రైస్తవనాడు'లో మేమేం వ్రాసినా, ఎవర్ని గురించి విమర్శనాత్మక రచనలు చేసినా అవన్నీ బైబిలుకు లోబడే ఉంటాయనుటలో పాఠకులకు ఏ సందేహం వలదు. మేమేం వ్రాసినా నూటికినూరు శాతం నిజాలైతేనే వ్రాస్తాం. అలాగే పేరు వ్రాయక పుస్తకాలు వ్రాసినా, ఉత్తరాలు వ్రాసినా అవి వ్రాసిన వారు క్రైస్తవులు కారు.. కాలేరు! అందుక్కారణం... క్రైస్తవులు చెప్పాల్సినవి బహిరంగంగానే చెబుతారు. తమ పేర్లను మరుగుచేసో లేక మరొకరి పేరుతోనో వ్రాయరు. వ్యక్తిగతమైన వ్యసనాలకు లేక సమాజం ఒప్పని వ్యవహారాల్లో ఇరుక్కుని తమ్మును తామే దిగజార్చుకుంటున్న వారిని గురించి బైబిల్లో వ్రాబయడిందాన్నిబట్టి ప్రార్థిస్తామేగాని వారిని గురించి 'క్రైస్తవనాడు'లో ప్రచురించం. పాఠకులిది గమనించాలి. అవి వాక్యానికి, దైవ సంకల్పానికి ఆటంకంగా ఉంటే బైబిలును బట్టే హెచ్చరిస్తూ సరిచేయుటకే ప్రాధాన్యమిస్తాం.. వారికోసం ప్రార్థిస్తాం. అందుకు మాకు దేవుడే సాక్షి. మాలో మీకేవైనా అలాంటివి కన్పడితే మా యెడలా మీరలాగే ప్రవర్తించాలని ఆశిస్తున్నాం. దేవునిలో మన ప్రయాణం 'ఇతరులకు' మాదిరిగా సాగాలి. మేం నిరంతరం బైబిలునే ధ్యానిస్తాం. ఆచరణలో అవి చూపేందుకు మమ్మల్ని మేమే అనుదినం నలుగ్గొట్టుకుంటుంటాం. ఇదీ మా 'కుటుంబమని', ఈ కుటుంబం క్రీస్తుకు సాక్షియని చెబుతూ.. దాన్ని నిలబెట్టుకొనేందుకే వాక్యం ద్వారా అహర్నిశలు శ్రమిస్తాం. అందుకు తండ్రియైన దేవుడే మాకు తోడు. మన ప్రభువైన యేసుక్రీస్తు వారే సహకారులు. పరిశుద్ధాత్మునిగా ఆయనతో మా అన్యోన్యసహవాసమే అందుక్కారణం.'దేవునికి స్తోత్రము'. 'క్రైస్తవనాడు' పాఠకులు, సహకారులు అందరూ అలా ఉండాలన్నదే మా అనుదిన ప్రార్థన. 'క్రైస్తవనాడు'పై ఎవరెటువంటి అపనిందలేసినా నమ్మొద్దనే చెబుతున్నాం. కావాలంటే వచ్చి మమ్మల్ని పరీక్షించి చూడండి. ఇదే మా కుటుంబం తరపున మీకు మా ఆహ్వానం. మీ ప్రార్థనా సహకారాలు 'క్రైస్తవనాడు' పరిచర్యకు మరింత సహకారంగా ఉన్నందున మీకు కృతజ్ఞతలు చెబుతూ... ***–ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు***

లోకోక్తి ➤ వినయ విధేయతలను వికసింపచేసేదే విద్య. - స్వామీ రంగనాధానంద.

శ్రీమతి 'పద్మలత సుకుమార్'

# తొలిజ్ఞాపకార్థ కూడిక



ప్రార్థిస్తున్న బిషప్ ఎమ్. మోహనరావు, విశాఖ.

**విజయనగరం, నవంబర్ 15:** స్థానిక నీలయ్యమ్మ సత్రం దరి ప్రభుసేవ చేస్తున్న దంపతులు రెవ.వి.సుకుమార్ పద్మలత దంపతులు, గతేడాది శ్రీమతి పద్మలత సుకుమార్ ప్రభువు నందు నిద్రించిన సంగతి పాఠకులకు విదితమే. నేడు తొలిజ్ఞాపకార్థ కూడిక జరిపారు. రెవ.వి. సుకుమార్, రెవ.వి. విజయకుమార్ (బొబ్బిలి)లు. ఉత్తరాంధ్ర బాప్టిస్ట్ సంఘ నాయకులేగాక, పెద్దాయనగా అందరూ పిలుచుకునే పిలిచే వి.శర్మ కుమారులు. శ్రీమతి పద్మలత నిద్రించి సంవత్సరం గడిచినా ఆలోటు తెలియనట్లు రెవ.వి.సుకుమార్ సేవలు జరుపుతున్నారు. పరిసర ప్రాంత సంఘ కాపరులను, సంఘస్థులను, విశ్వాసులను నిరంతరం దర్శిస్తూ బలపరుస్తున్నారని రెవ.వి.సుకుమార్ సేవలను గురించి చెబుతున్నారు. ఆ ప్రాంతీయులు, ఆయన్నెరిగిన వారు ఆయన మనోనిబ్బరానికి ఆశ్చర్య పడుతుంటారు. ఇక హోం నందున్న పిల్లలైతే ఆయన్ని 'మా సార్' అంటూ ఎంతో ప్రేమ కన్పరుస్తారు. ఆ క్యాంప్‌కి వచ్చేవారిని ఆ పిల్లలెంతో సాదరంగా ఆహ్వానిస్తుంటారు. వారిని చూస్తే 'ఆర్ఫన్స్' అనలేమని కాపర్లంటుంటారు. ఆ విధంగా పిల్లల్ని చూస్తున్న రెవ.వి.సుకుమార్ తన భార్య శ్రీమతి పద్మలత లేని లోటును ఇంత వేగంగా పూడ్చుకొన్న విధానం ఎంతైనా అభినందించదగినదని సాక్ష్యమిస్తుంటారు. ఒకపై కూడా ఆయన సేవలు మరింత విస్తరించాలని ప్రార్థిస్తామన్నారు. కార్యక్రమాన్ని ఆద్యంతం ఆయన సోదరులు రెవ.వి.విజయకుమార్ ఓ క్రమంలో నడిపారు. తొలి ప్రార్థన బిషప్ ఎం.మోహనరావు చేసారు. వాక్యంతోబాటు శ్రీమతి పద్మలత చేసిన పరిచర్యలను గురించి ఆహుతులకు అందించారు రెవ.ప్రభుదాస్. విశాఖలో ప్రముఖ పేరెన్నికగన్న, 'క్రైస్తవనాడు' పాఠకులకు సుపరిచితులైన బిషప్.డా.కె.జాన్ పీటర్ శ్రీమతి మరియు కుమారుడు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. వీరు రెవ.వి.సుకుమార్‌లు బంధువులే. అలాగే కార్యక్రమంలో కుటుంబీకులు, ఆ ప్రాంత క్రైస్తవనాయకులు, విశ్వాసులు, శ్రీమతి పద్మలత సుకుమార్‌ను ప్రేమించినవారెందరో ఆమె జ్ఞాపకాలను మరోసారి గుర్తుచేసుకున్నారు. పాల్గొన్నారు.



కృతజ్ఞతలు చెబుతున్న రెవ.వి. సుకుమార్ (విజయనగరం) మరియు రెవ.వి.విజయకుమార్ (బొబ్బిలి)



యవ్వనస్థుల వివాహ అవశ్యకతను చాటిన

# 'క్రైస్తవ కళ్యాణ పరిచయ వేదిక'






**విజయనగరం, నవంబర్ 12 :** క్రైస్తవ యవ్వనస్థుల్లో అనేకమంది వివాహ వయస్సు దాటిపోతున్నా వారికి వివాహాలు కావట్లేదు. ఆ కొరత తీర్చేందుకా అన్నట్లు 'సంఘమిత్ర' డా.ఆర్.ఎస్.జాన్ 'క్రైస్తవ కళ్యాణ పరిచయ వేదిక'ను మరోసారి ఏర్పాటు చేసారు. డా.ఆర్.ఎస్.జాన్ సెక్రటరీగానున్న స్థానిక 'సిమ్స్ ప్లాటినం చర్చి' అందుకు వేదికైంది. డిసిడబ్ల్యూఎ మరియు ఐబిడబ్ల్యూఎ వారు సహకారమందించారు. గతంలోను డా.ఆర్.ఎస్.జాన్ ఇలాంటి కార్యక్రమాన్ని ఏర్పాటు చేసారని తెలిసింది. అపుడు పాల్గొన్న వారిలో కొందరి వివాహాలూ జరిగాయని తెలిసింది. నేటి కార్యక్రమంలో వందలాది కుటుంబాలు పాల్గొన్నాయి. ఉదయం వాక్యాన్ని సంఘకాపరి రెవ.జోసఫ్ ప్రకాశ్ వినిపించారు. మధ్యాహ్నం వధూవరుల పరిచయాలను ఏర్పాటుచేసారు. ఏర్పాట్లలో ఏ లోపం లేకుండా చేయుట 'సిమ్స్ చర్చి' వారికి కొట్టిన పిండే. అందుకనుకూలంగానే వచ్చిన వారందరూ సహకరించారు. విశాఖనుంచి రెవ.రాజబాబు, విజయనగరం నుంచి రెవ.ఫిలోమోను తదితరులు వేదికనలంకరించారు. రాబోయే రోజుల్లో ఎంతమంది యవ్వనస్థులు ఈ వేదిక ద్వారా ఒకటవనున్నారో చూడాల్సిందే!

బ్రదర్ వైకెయార్ గారి అల్లుడు మరియు కుమార్తెకు

## 7వ పెండ్లిరోజు శుభాకాంక్షలు

(16-11-2012)



కుమారులు స్వర్ణరాజ్ పాల్, ప్రభురాజ్ పాల్‌లతో బ్రదర్ ఎ. ప్రేమ్ కుమార్-శివలక్ష్మి దంపతులు

- 'క్రైస్తవనాడు' ఫ్యామిలీ & స్టాఫ్ (విశాఖ)

**అవునా? కాదా?**

## క్రైస్తవుల ముసుగులో దౌర్భాగ్యులు!

నెల నెలా డబ్బులిస్తారని బైబిలు నేర్చుకున్నవారు కొందరైతే... ఆస్తులు పోగేసుకోడానికి డిగ్రీలు, డాక్టరేట్లు అమ్ముకుంటున్న బోగస్ బైబిల్ కాలేజీ ప్రొఫెసర్లు, డైరెక్టర్లు ఉన్నారని విశ్వాసుల్లో బలంగా చర్చలు జరుగుతున్నాయి. అలాగే భార్యలను విడిచి ఇతర స్త్రీలతోను, ఇతరుల భార్యలతోను సిగ్గు లజ్జా లేకుండా తిరుగుతున్నవారున్నారనీ వింటుంటాం. ఈ కోవలో కాపర్లు, సంఘపెద్దలూ ఉన్నారని వినుట కడుశోచనీయం. ఇలాంటి ప్రవర్తన గలవారందరూ దౌర్భాగ్యులేనని విశ్వాసులు చెప్పుకుంటున్నారు. దీనిపై అట్టివారెలా స్పందిస్తారో లేక తమ బ్రతుకుల్లో మార్పును కన్పరుస్తారో చూడాల్సిందే. మార్పును కన్పరుచుటే వారికి శ్రేయస్కరమంటున్నారు బైబిల్లో దేవుని మనస్సెరిగినవారు. ప్రియ పాఠకులూ మనం దేవుని కుటుంబీకులంగానే ఉందాం!

**చర్చిల్లో, సభల్లో ఒకరు బోధిస్తుంటారు లేక ప్రార్థిస్తుంటారు. 'మరొకడు' ఆ వెనకే నిలబడి 'ఫోన్' మాట్లాడుతుంటాడు. నమ్మట్లేదా? లేక మీరూ అట్టి సంగతులను చూచారా? అట్టి వారినేమనాలి? ఆలోచించండి!**

(త్వరలో అట్టి సన్నివేశానికి సంబంధించిన ఫొటోలతో సహా ప్రచురిస్తాం)

జీవితాన్ని నూతన పరచే
క్రీస్తు దీవెన పండుగలు
విశాఖపట్నం

తేదీలు : జనవరి, 2013
9, 10, 11
బుధ, గురు, శుక్ర వారాల్లో
స్థలం : గురజాడ కళాక్షేత్రం, సిరిపురం జం॥, విశాఖపట్నం -03
సమయం : ప్రతి రోజు సా॥ 5:00 లకు
పాల్గొనండి! దైవాశీర్వాదం పొందండి!!
డా॥ పి.జె.స్టీఫెన్ పాల్
వివరములకు: 9393117979

## 'ప్రమాదంలో ప్రపంచం'



**నవంబర్ 17, విశాఖపట్నం :** జనాలు లేక.. రాక, వచ్చిన జనాల్నీ నిలుపుకోలేక విశాఖలో అబాసు పాలైన ఒకనాటి పి.డి.సుందర్రావు శిష్యుడు డా.సత్యవేద సాగర్. 'ప్రమాదంలో ప్రపంచం' పేరుతో విశాఖలో స్థానిక గురజాడ కళాక్షేత్రంలో జరిగిన సభలు వెలవెల బోయాయి. నిర్వాహకుల లోపాలు కొట్టొచ్చినట్లు కన్పించాయి. వేదిక ప్రక్కన సభ జరుగుతుండగానే నిర్వాహకులైన యువకులు వాగ్వాదాలకు దిగిన వైనం చూచేవారికి దిగ్భ్రాంతి కలుగజేసిందన్న చర్చలు జరిగాయి.

ఈ సభలకు ముందే స్థానిక కాపర్లకు భోజనాలు, ట్రావెలింగ్ చార్జి ఇస్తూ ఓ చిన్న పాటి సదస్సు ఏర్పాటు చేసారు. ఈ సదస్సు ఎవరిది? ఎవరొస్తున్నారని నిర్వాహకులను కొందరు కాపర్లు ప్రశ్నిస్తే... 'మీరు రండి మీకే తెలుస్తుందని నిర్వాహకులు చెప్పేవారని' తెలిసింది. ఎవరొస్తున్నారో చెప్పుకొనే పరిస్థితీ నిర్వాహకుల్లో లేదు. ఎందుకంటే బోధకు వచ్చిన డా. సత్యవేదసాగర్ ఒకనాటి పి.డి.సుందర్రావు (విశాఖ) శిష్యులు. అందువల్ల వ్యతిరేకత వస్తుందన్న మీమాంశ వారిని అలా ప్రవర్తింపజేసి ఉండొచ్చు అన్న చర్చలు కాపర్లలో సాగాయి. స్థానికంగా పి.డి. సుందర్రావు ఆయన అనుయాయులపై కొంత వ్యతిరేకతుందన్నది బహిరంగ రహస్యమే. విదేశీయులు వచ్చినప్పుడు కాపర్లను ఆకర్షించి, తద్వారా సంఘస్తులను సభలకు రప్పించే పద్దతే భోజనాలు, ట్రావెలింగ్‌లు ఇస్తామనుట. ఈ సభల నిర్వాహకులూ అదే పద్దతి పాటించుట కడుశోచనీయమని చాలామంది అంటున్నారు. అందుకే కాపర్లకు సదస్సులో భోజనాలు, ట్రావెలింగ్ చార్జీలు ఇచ్చారని చెప్పుకుంటున్నారు. ఈ బోధకుని గురువు పి.డి.సుందర్రావు ఎప్పుడూ ఇలా చేయలేదనే చెబుతూ.. అయినా, ఆయన సభలకు ప్రజలు విపరీతంగా వస్తారంటున్నారు. అది ఆయన బోధ, హావభావాల సమ్మేళనాల గొప్పదనమేనంటున్నారు. ఏదేమైనా దేవుని గురించి చెప్పేందుకు వచ్చేవారు వృధాగా ధనాన్ని ఖర్చుచేయుట న్యాయం కాదంటున్నారు. సభల్లో జనాలు లేక, బోధకులైన డా. సత్యవేదసాగర్ ప్రజల హాజరుతో సంబంధంలేదని, వచ్చినవారిలో ఎంతమందిలో వాక్యం ఫలించిందనేదే ప్రధానమని బోధకు మొదట్లోనే తన మీద తానే 'కౌంటర్' వేసుకొన్నారు. జనాలు లేనందున ఆయనలా తప్పించుకోవచ్చునేమోగాని, జ్ఞానం తెలుసునని, బైబిల్ స్పెషలిస్ట్‌నని 'ప్రచారం' చేసుకునే ఆయనికి లక్షలు రూపాయలు కొద్దిమందిలో దేవుని వాక్యం ఫలించుటకు ఖర్చుచేయుట తగదన్నది ఎరుగరా అని ప్రశ్నించువారూ ఉన్నారు. ఆయన అనుకునేట్లు కొందరే సభలవల్ల వాక్యంలో ఫలిస్తే... ఆ 'కొందరి' కోసం లక్షలు ఖర్చుచేయనవసరం లేదు. వ్యక్తిగతంగా అదే సొమ్ముతో 'అనేకుల్ని' దేవునికోసం ఫలించేవారిగా మలచొచ్చు. అన్న వాదన అక్కడ విన్పడింది. ఆ మాత్రం 'జ్ఞానం ఆయనకు లేకుండుట ఆశ్చర్యమేనంటున్నారు. 'సామ్రాజ్యాలు పేరిట ఆస్తులు పోగేసుకుంటున్నవారు యువతనే లక్ష్యం చేసుకుంటున్నారు! ఇటువంటి సభలవల్ల 'యువత' తమ కష్టాన్ని, ధనాన్ని కుటుంబానికీ ఇవ్వక, దేవునికీ ఉపయోగించక నష్టపోతున్నారని చాలామంది అభిప్రాయపడుతున్నారు. బోధకులను హెచ్చిస్తూ వారి వెర్రి వ్యామోహంలో పడి కోరి నాశనం తెచ్చుకుంటున్నారనీ బాధ పడుతున్నారెందరో. దీని వల్ల బోధకులు ప్రచారమైపోతున్నారు. సంపాదించుకుంటున్నారు. 'ఎవరి సామ్రాజ్యాలు' వారు నిర్మించుకుంటున్నారు. చెడి 'పోయేది' అమాయకంగా వారిని అనుసరించే, అభిమానించే యువతేనంటున్నారు. అందుకు సాదృశ్యంగా రాష్ట్రంలో కొందరి బోధకుల వెంట తిరుగుతున్న యువతే కన్పడుతున్నారన్నారు. యువతీయువకులు ఈ విషయంలో ఆలోచించాల్సిన సమయం ఆసన్నమైంది. అది వారికే మేలు చేస్తుంది. ఆరాధించి, గొప్ప చేయాల్సింది వ్యక్తుల్ని కాదు దేవున్ని, యేసుని అంటున్నారు. వ్యక్తుల్ని ఆరాధించుట వల్ల వారు ఆయా ప్రాంతాల్లో తమ సొంత సామ్రాజ్యాలను నిర్మించుకుంటున్నారు. అవి వారికి, వారి కుటుంబాలకు ఆస్తులు కావా? అనీ ప్రశ్నిస్తున్నారెందరో. అవునా కాదాయని యువతే కాదు వారిని కన్నవారూ ఆలోచించాలి. ఏమంటారు?

## నవంబర్...నాడు!

History...'NOVEMBER'!

**నవంబర్ 1**

- ❖ క్రీ.శ.1956లో ఆంధ్రప్రదేశ్‌తో పాటు కేరళ, బీహార్, కర్ణాటక, మధ్యప్రదేశ్, రాజస్థాన్, అస్సాం, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలు ఏర్పడ్డాయి.
- ❖ క్రీ.శ.1973లో మైసూరు రాష్ట్రం పేరును కర్ణాటకగా మార్చారు.

**నవంబర్ 3**

- ❖ క్రీ.శ.1838లో ప్రపంచ ఆంగ్ల దినపత్రికల్లో అత్యధిక సర్క్యులేషన్ గల 'ద టైమ్స్ ఆఫ్ ఇండియా' ప్రచురణ ప్రారంభమైంది.
- ❖ క్రీ.శ.1893లో విటమిన్ 'కె'ను కనుగొన్న అమెరికా శాస్త్రవేత్త ఎడ్వర్డ్ డోయిసీ జయంతి.

**నవంబర్ 5**

- ❖ క్రీ.శ.1920 రెడ్‌క్రాస్ సంస్థ భారతీయ శాఖ ఏర్పాటైన రోజు.
- ❖ క్రీ.శ.1951 పశ్చిమ, మధ్య రైల్వేలు ముంబయిలో ఏర్పాటయ్యాయి.
- ❖ క్రీ.శ.1967 'ఏటీఎస్-3' కృత్రిమ ఉపగ్రహాన్ని అమెరికా ప్రయోగించింది. రోదసి నుంచి పూర్తిస్థాయిలో భూమి ఛాయాచిత్రాలను తీసిన మొదటి ఉపగ్రహం అది.

**నవంబర్ 6**

- ❖ క్రీ.శ.1923లో వారినికి ఐదురోజులతో రష్యా ప్రయోగాత్మక కాలమాన పద్ధతిని ప్రవేశపెట్టింది.

**నవంబర్ 7**

- ❖ క్రీ.శ.1933 గాంధీజీ హరిజనోద్ధరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన రోజు.

**నవంబర్ 8**

- ❖ క్రీ.శ.1948లో మహాత్మాగాంధీని హత్యచేసినట్లుగా నాథూరాంగాడ్సే అంగీకరించాడు. కానీ అందుకు కుట్ర చేసినట్లుగా మాత్రం ఒప్పుకోలేదు.

**నవంబర్ 9**

- ❖ క్రీ.శ.1861 ప్రపంచంలో మొదటి ఫుట్‌బాల్ మ్యాచ్‌ని కెనడాలో నిర్వహించారు.
- ❖ క్రీ.శ.1953లో ఫ్రాన్స్ నుంచి కాంబోడియా స్వాతంత్ర్యాని పొందింది.
- ❖ క్రీ.శ.2000లో మన దేశంలో 27వ రాష్ట్రంగా ఉత్తరాఖండ్ ఏర్పడింది.

# హెబ్రోన్ హౌస్ ఆఫ్ వర్షిప్ చర్చ్ 'పాస్టర్స్ డే'




**అక్టోబర్ 14, విశాఖ :** స్థానిక హెబ్రోన్ హౌస్ ఆఫ్ వర్షిప్ చర్చిలో 'పాస్టర్స్ డే'ను జరిపారు. ఈ సందర్భంగా శ్రీమతి మేరి జార్జిను(ఈమె విశాఖలో సేవచేసి ప్రభువునందు నిద్రించిన ప్రముఖ క్రైస్తవనాయకులు రెవ.జార్జి రాజు (శ్రీమతి), పాస్టర్ రాయ్ థియోఫిలస్ (ఈయన ప్రముఖ తర్జుమాదారులు డా.సువార్త రాజుకు సోదరులు) కుటుంబాన్ని మరియు డా.జాన్ సుధాకర్(ఈయన రెవ.జార్జి రాజు అల్లుడు) కుటుంబాన్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంఘపెద్దలు చంద్రమౌళి, ప్రొ.సంపత్ కుమార్, రాజ్ కిషోర్, ఫ్రెడ్రిక్, అరకు ప్రసాద్ మరియు జెస్సీ ప్రియ తదితరులు పాల్గొన్నారు.

# 'మెడికల్ క్యాంప్'

**నవంబర్ 16, విశాఖ :** రెవ.జార్జిరాజు(లేటు) స్థాపించిన హెబ్రోను ప్రార్థనా మందిరం తరపున వారి కుమార్తె, అల్లుడు సుధాకర్‌లు 'మెడికల్ క్యాంప్' జరిపారు. ఈ క్యాంప్ విశాఖలో మంగాపురం కోలనీ, రైల్వే న్యూ కోలనీ, భూపేష్ నగర్‌లలో జరిగింది. విదేశీ సర్జన్లు పాల్గొని ఎందరికో ఆరోగ్యరీత్యా సహకారమందించారు. ఆర్థోపెడిక్, ఫిజియోథెరపీ, పంటికి సంబంధించిన మందులు ఇచ్చారు. ఎందరికో ఆయా వ్యాధుల నుంచి ఉపశమనం కలిగించారని ఆ ప్రాంతీయులు చెప్పుకున్నారు. ఇటువంటివి మరెన్నో చేయాలని వారిని గురించి ఆ ప్రాంతీయులు ఆశిస్తున్నారు. రెవ.జార్జిరాజు కుమార్తె, అల్లుడు సుధాకర్‌లు అందుకనుగుణంగానే తమ పరిచర్యలను మరింత విస్తరిస్తామన్న భరోసా కలిగున్నారు. వారికోసం ప్రార్థించాల్సిన అవసరం ఉంది. ప్రార్థించాలనే కోరుతున్నారెందరో!

**లోకోక్తి : ➤ అధికమైన ఆశ ఎవర్నయితే పట్టి పీడిస్తుందో అతడు ఎంతటి పాడు కార్యానికైనా ఒడిగడతాడు - స్వామి వివేకానంద.**

**లోకోక్తి : ➤ తెలివైనవారు తెలుసు కాబట్టి మాట్లాడతారు. తెలివిలేని వారు మాట్లాడాలి కాబట్టి మాట్లాడతారు - ప్లేటో.**

# దేవుడు కనబడ్డాడు! నాతో మాట్లాడాడు!!

## దొంగ బోధకుల, మోసగాళ్ల బంగారు మాటలివి. జాగ్రత్త సుమా!

దేవుడు కనబడ్డాడు. నాతో మాట్లాడాడు. ఆయన మెల్లని స్వరం విన్నాను. పరలోకం, నరకం చూపించాడు దేవుడు. తదితర సంగతులను విశ్వాసులకు బెబుతూ పబ్బంగడుపుకుంటున్న వారెందరో క్రైస్తవబోధకుల్లో కన్పడుతుంటారు. అట్టి వారందరూ దొంగలే! మోసగాళ్లే! విశ్వాసుల్ని అమాయకుల్ని చేసి తమ ఆధిక్యతలను పెంపొందించుకొనేందుకు అట్టివారు ప్రయత్నిస్తుంటారు. కాబట్టి అట్టి దొంగ బోధకుల, మోసగాళ్ల బారిన ఎవరూ పడకూడదనే ఈ ప్రకటన ఇస్తున్నాం. 'క్రైస్తవనాడు' పాఠకులు ఈ విషయాన్ని వీలున్నంతమట్టుకు అందరికీ చేరవేయాలని కోరుతున్నాం. ప్రత్యక్షంగా దేవుని చూచాం, ఆయన మాటలు విన్నా, ఆయన చెప్పారు కాబట్టే చేస్తున్నాం. అంటూ మీకు ఎదురైన వారందర్నీ నిలబెట్టి ప్రశ్నించండి. వారి బారినుంచి విశ్వాసులను కాపాడండి అని పాఠకులను కోరుతున్నాం. బైబిల్లో పట్టున్న వారి మాటలే ఇవి.

దేవుడు కనబడరు. ఎవరితోనూ మాట్లాడరు. 'ఇది లేఖన సత్యము మరెలా దేవున్ని చూడగలం?'

మరెలా ఆయన మాటలను వినగలం? ఇత్యాది అన్ని ప్రశ్నలకు, సందేహాలకు లేఖనాలను బట్టి బ్రదర్ వైకెయార్ వివరణ ఇవ్వనున్నారు. తదుపరి 'క్రైస్తవనాడు' పేపర్లను మిస్సవకండి. బైబిలునే నమ్మండి. దుర్బోధకులను కాదు. ఇది అతిప్రాముఖ్యమైన సంగతి. బైబిలుకు సంబంధించి అనేక మర్మగర్భ వాక్య వివరణలను ప్రతీ 'క్రైస్తవనాడు' పేపరు ద్వారా నేర్చుకుంటున్న అనేకుల్లో మేమున్నామని చెప్పుకొనుటకు ఎంతో సంతోషిస్తున్నాం. లేఖనసత్యాల యెడల ఆసక్తితో ఈ విషయాలను మిగతా 'క్రైస్తవనాడు' పాఠకులకు, చదువుతున్న ఇతరులనేకులకు ప్రేమతో తెలుపుతున్నాం.

**- వాక్య ప్రేమికులు, విశాఖపట్నం.**

# 'క్రిస్టియన్ ఎడిటర్స్ అసోసియేషన్ (CEA)'

(CEA) ఉందా? లేదా? ఉంటే.. అందు 'క్రైస్తవనాడు' ఎడిటర్ బ్రదర్ వై.కనకరాజు ఉన్నారా? క్రిస్టియన్ ఎడిటర్స్ అసోసియేషన్ తరపున ఇప్పటి వరకు జరిగిన తంతు ఏంటి? ఇకపై క్రిస్టియన్ ఎడిటర్స్ అసోసియేషన్ పరిస్థితేంటి? ఇత్యాది ప్రశ్నలు నా దృష్టికొచ్చాయి. దానికి వివరణ ఇవ్వాల్సిన పరిస్థితులేర్పడ్డాయి. అందుకే 'క్రైస్తవనాడు' ద్వారా ఈ వివరణ పత్రికాముఖంగా ఇస్తున్నా. చదవండిక! ఎవర్నీ నమ్మి మోసపోవద్దని, ఎవరి బెదిరింపులకు భయపడాల్సింది లేదని సవినయంగా తెలుపుతున్నాం. క్రిస్టియన్ ఎడిటర్స్ అసోసియేషన్ పేరున ఎవరు బెదిరించినా పోలీసుల దృష్టికి తీసుకెళ్లండి. మీకు వీలుంటే మిగతా పేపర్ల వారితో సంప్రదించండి.

ఎవరు ఏ సంస్థ స్థాపించినా పదిమందికీ ఉపయోగపడాలి. అందుకు త్యాగం ఎంతో అవసరం. అంతేగాని పదిమందినీ దోచుకొనేందుకు ఆయా సంస్థలను వాడుట నేరం. అట్టి దౌర్భాగ్యపు చర్యలకు పాల్పడే వారు నేరస్తులు. సమాజానికి పట్టిన ఛీడపురుగులు. అట్టి వారికి 'సంఘంలో' మంచి పేరు ఉండదు. కుటుంబసాక్ష్యాలు అసలే ఉండవు. కావాలంటే పరీక్షించి చూడండి అంటున్న దైవ సేవకులెందరో గలరు.. జాగ్రత్త సుమా!

క్రిస్టియన్ ఎడిటర్స్ అసోసియేషన్ (CEA) స్థాపించాలన్నది బ్రదర్ ఇశ్రాయేలు రాజు ఆలోచన. ఆయన 'మెస్సియా వాయిస్' పేపరును తూ.గో.జిల్లా 'ఏడిద' కేంద్రంగా నడుపుతున్నారు. ఆయన మొదట సంప్రదించింది 'క్రైస్తవనాడు' ఎడిటర్‌గానున్న నన్నే! అందర్నీ 'కలిసి' మాట్లాడిన తర్వాతే కార్యక్రమంలో ముందుకెళ్దామన్నాను. ఆ సలహా అమలు జరగలేదు. అందువల్ల నేను వారికి సంబంధించిన ఏ కార్యక్రమంలోనూ లేను. వారికి వారే ప్రెసిడెంటు, సెక్రటరీ, ట్రెజరర్లుగా ఎన్నికై ముందుకెళ్దామనుకున్నారు. అదెంతో కాలం సాగలేదు. పొరపొచ్చాలు వచ్చి ఒకర్ని ఒకరు తారాస్థాయిలో తిట్టుకునే స్థితికీ వెళ్లిపోయారు.. తదనంతరం విడిపోయారు. ఈ లోపునే సి.ఇ.ఎ. పేరు చెప్పుకుంటూ ఎవరికిష్టమొచ్చినట్లు వారు ప్రవర్తించినట్లు, దర్పం వెలగబోస్తూ తిరిగినట్లు నా దృష్టికొచ్చింది. నా దృష్టికి తెచ్చిన వారితో నేను CEAలో లేనని చెబుతూనే ఉన్నాను. నేనందులో ఉన్నాననుకుని ఎందరో వారిని గౌరవించినట్లూ అక్కడక్కడ చెప్పుకుంటున్న విషయాలు వినికిడిలోకి వచ్చాయి.

తర్వాతి కాలంలో వారిలో వారే ఒకరిపై నిందలు మరొకరు వేసుకుంటూ, సొమ్ములు కూడా గల్లంతైనాయనీ చెప్పుకున్నారు. ఈ మధ్యే బ్రదర్ ఇశ్రాయేలు రాజు నన్ను మరలా సంప్రదించారు. నేను మొదట్లో చెప్పినట్లుగానే చెప్పాను. నేనే పదవుల్లోనూ ఉండనని. అందుక్కారణం... నాపై నాయకుని(అధ్యక్షుని)గా ఉండే అర్హతగలవారు మంచి సాక్ష్యం కలిగుండాలి? అట్టి నాయకులు మన ప్రభువైన యేసుక్రీస్తు ఉండగా మరొకరు నాకేల? బ్రదర్ ఇశ్రాయేలు రాజు, బ్రదర్ డి.జె.మోహన్ కుమార్, 'క్రిస్టియన్ వెలుగు' సంపాదకులు నన్ను సంప్రదించారు. మేమంతా 'కాకినాడ'లో గల రెవ.మూర్తిరాజు, 'యోక్' పత్రిక సంపాదకుల ఆతిథ్యంలో వారు ఆరాధించే స్థలంలోనే భేటీ అయ్యాం. ఆ భేటీలో గతంలో ఉన్న ఎడిటర్లు, నూతనంగా మరి కొందరు ఎడిటర్లూ పాల్గొన్నారు. వారు గతంలో జరిగేవి ఇకపై జరగకుండేట్లు జాగ్రత్త పడాలని తీర్మాణం చేసుకున్నారు. మళ్లీ కొత్తగా సి.ఇ.ఎ. ఎన్నిక జరిగింది. అందు అధ్యక్షునిగా రెవ.పి.సుదీర్‌బాబు 'స్వచ్ఛందవాణి' విజయవాడ; ఉపాధ్యక్షులుగా పి.జె.ఇశ్రాయేల్ రాజు 'మెస్సీయా వాయిస్' ఏడిద; ప్రధాన కార్యదర్శిగా డా.రెవ.డి.జె.మోహన్ కుమార్ 'క్రిస్టియన్ వెలుగు' విజయనగరం; కోశాధికారిగా ప్రశాంత్ కుమార్ 'ప్రైజ్' కాకినాడ; సహాయ కార్యదర్శిగా టి.ప్రసన్న కుమార్ 'గుడ్ టైమ్స్' కాకినాడ ఉన్నారు. ఆతిథ్యమిచ్చిన రెవ.మూర్తిరాజు; 'క్రైస్తవసమాజం' ఎడిటర్ వేపూరి శ్యాం సుధాకర్, నర్సాపురం; 'స్వర్ణదీపిక' ఎడిటర్ బ్రదర్ శివాజి రాజు, విజయవాడ; 'ది సొల్యూషన్' ఎడిటర్ బ్రదర్ అబ్రహాం బొకినాల, మచిలీపట్నం; 'క్రైస్తవనాడు' ఎడిటర్‌నైన నేను సి.ఇ.ఎ.కి అడ్వైజర్లంగా ఉండేందుకు ఒప్పుకున్నాం. ఈ విషయాన్ని ప్రత్యక్షంగా నాడు కార్యక్రమంలో పాల్గొన్న నేను, బ్రదర్ వేపూరి సుధాకర్ కార్యక్రమానికి అనివార్య కారణాల వల్ల రాలేక పోయిన బ్రదర్ శివాజి రాజు, బ్రదర్ బొకినాల అబ్రహాంలకు తెలిపాం. వారు తమ మద్దతు తెలిపారు. ఇకపై కార్యక్రమాలన్నీ 'అందరం కలసి' చర్చించి చేద్దామన్న మౌఖిక నిర్ణయాలు జరిగాయి. ప్రస్తుత కమిటీ వారి ఆలోచనలు కార్యరూపాన మరింత ముందుకెళ్లుటకు అందరూ కృషిచేయాలని ఆశిస్తూ... – ప్రేమతో బ్రదర్ వై.కనకరాజు.

(ప్రస్తుతం ఎన్నికైన బాడీ రిజిస్ట్రేషన్ జరిగి కార్యక్రమాలు చేసిన తర్వాత ఆయా వివరాలు ప్రచురించగలం.)



ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## ముత్యాల సరాలు యేసు, క్రీస్తా?

ఒకసారి ఒక దగ్గర యేసుక్రీస్తు బోధ చేస్తున్నారు. రకరకాల జనం గుమిగూడారు. అప్పటి వరకు యూదులు చేస్తున్న కొన్ని ఆచారాలను ఖండించారు. వింటున్న వాళ్లల్లో కొందరికి విస్మయం కలిగింది. మనవాళ్ళు చంపాలని ప్రయత్నిస్తున్నది ఈ యేసునేకదా? ఇంత బహిరంగంగా యూదాచారాలను విమర్శిస్తున్నా - ఆయన్ని ఒక్కమాట కూడా తప్పుపట్టడం లేదేంటి? మన మతాధికారులు ఈయన్ని క్రీస్తు అని అంగీకరిస్తున్నారో ఏంటో? కాని క్రీస్తు ఎక్కడి నుండి వస్తాడో, ఎలా వస్తాడో ఎవరికీ తెలియదుగదా. మరి ఈ యేసు వచ్చింది ఎక్కడి నుండో మనందరికి తెలుసుగదా? ఇతని కుటుంబం మన మధ్యలోనే ఉన్నారు గదా?

వాళ్ల గుసగుసలు రుసరుసలు యేసుకు తెలిసిపోయాయి. బిగ్గరగా అన్నాడు. 'ఔను, నేనెవరినో మీకు తెలుసు. తెలియంది మాత్రం, నేను స్వతహాగా రాలేదని, నన్ను దేవుడు పంపించాడని. ఆయన దగ్గర నుండి వచ్చాను గనుక నాకు తెలుసు. దాని అర్థం అసలైన దేవుడిని వదిలేసి, మీ పితరులు ఏర్పాటు చేసిన ఆచార వ్యవహారాలను పట్టుకు వ్రేలాడుతున్న మీకు, నేను ఈ లోకానికి ఎందుకు వచ్చానో, ఎలా వచ్చానో, నేను ఏసును మాత్రమే కాదు, క్రీస్తును అని తెలియదు.

ఇది బైబిలులోని కొత్త నిబంధన అనే విభాగంలో యోహాను అనే మహానుభావుడు వ్రాసిన "సువార్త" అనే భాగంలో ఉంది. యేసు వేరు, క్రీస్తు వేరునా? ఏ ఆచారాలను ఆయన విమర్శించాడు? ఎందుకు ఆనాటి మతాధికారులు ఆయన్ని చివరకు సిలువ వేసి మరీ చంపేశారు. ఆయన మళ్లీ ఎలా బ్రతికాడు?

ఈ వివరాలన్నీ కూలంకషంగా ఉన్న కొత్త నిబంధన గ్రంథాన్ని చదవండి. ఒక పోస్టు కార్డు మీద వ్రాస్తే ఉచితంగా పొందవచ్చు. అప్పుడు ప్రపంచంలో ఎక్కువ మంది ఆయన్ని దేవుడుగా ఎందుకు కొలుస్తున్నారో తెలుస్తుంది. తెలుసుకోవడంలో తప్పులేదుగా.

**నిరీక్షణ**

*ఇదీ అడ్రసు*
*పోస్ట్‌బాక్స్ నెం.608,సీతమ్మధార,*
*విశాఖపట్నం-13.*

ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం! ఉచితం!

## క్రైస్తవమంటే మతంకాదు, ఇక మతమార్పిడికి చోటెక్కడ?

(మొదటిపేజీ తరువాయి)

పరిపూర్ణానంద క్రైస్తవ్యంపై ఇంకా ఎన్నో రకాలుగా విమర్శలు చేసారు. చానళ్లలో చర్చలు జరుపుతూ రకరకాల వ్యాఖ్యానాలూ చేసారు. పరిపూర్ణానంద 'నోస్ట్రడామస్' చెప్పినట్లు క్రీ.శ.2016నాటికి దేశం గురుస్థానం పొందాలంటే క్రీ.శ.2014 నాటికే దేశం కాషాయం కావాలనుకొంటున్నారు. అది అసంభవం. రథయాత్ర కేవలం క్రైస్తవ్యంపై దాడి కోసమేనన్న అభిప్రాయాలు రాష్ట్ర క్రైస్తవుల్లో నెలకొంది. ఇలాంటి దాడులెన్నైనా క్రైస్తవ్యాన్ని ఏం చేయలేవన్న ధీమా క్రైస్తవులకుంటుంది. అందుక్కారణం.. క్రీస్తుని అంగీకరించుటంటే శరీర సంబంధ క్రియలతో కూడిన ఆహార్యంగాని ఆచార వ్యవహారాలు గాని కాదన్నది గమనార్హం. క్రీస్తుని అంగీకరించుటంటే కేవలం 'మనసు' మారుటే. ఓ వ్యక్తి మనస్సు మారాలంటే ఎంత కష్టమో ఆయనకిప్పుడు అర్ధమైనట్లుంది. అందుకే 'యాత్ర'తో మార్చేద్దామనుకుంటున్నారు. 'యాత్రలు' మనిషినే మార్చలేవు. ఇక మనస్సుపై ఏం ప్రభావం చూపగలవు? ఆలోచించాలి! మనస్సు ప్రలోభాలకు లొంగదు. లొంగినట్లు కన్పించినా అది నటనే! క్రైస్తవ్యం నటన కాదు, వేషధారణ అంతకంటే కాదు. నశించిన దాని వెదికి రక్షించుటకొచ్చానన్న యేసుక్రీస్తు మాట ఈనాటిది కాదు. నాడు మొదలైన ఆ మాట ప్రభావం నేటికి, ఏనాటికైనా నశించిన

### క్రైస్తవ్యమంటే కేవలం మనసు మారుటే!

వారినెందర్నో సన్మార్గాన నడుపుతుందన్న సజీవ సాక్ష్యం కలిగుంది. అందుకు నిదర్శనంగానే నేడెందరో హంతకులు, దొంగలు, ఫ్యాక్షనిస్టులు మరనేక రకాల చెడు పనులను చేసినవారు మారు మనస్సు పొందారు, పొందుతూనే ఉన్నారు. ఇది అప్రతిహతంగా సాగాల్సిందే. దీనికెవరూ అడ్డుకట్ట వేయలేరు.. వేయనేరరు. ఒకవేళ ప్రయత్నించినా భంగపాటు తప్పదన్నది బైబిల్ పండితుల భరోసా. క్రైస్తవులు యేసుక్రీస్తు చెప్పినట్లు జీవిస్తూ ఆయన బోధలను లోకానికి చెబుతున్నారు. సమాజానికి చీడపురుగుల్లా జీవించక, మేలు చేసేవారిగానే ఉంటారు. ఇవేవీ పరిపూర్ణానందకు కన్పడలేదా? వారిని గురించిన సాక్ష్యాలు వీధివీధినా ప్రకటించబడుచుండగా ఆయన వినలేదా? దుర్మార్గులు అలా మారుట ఆయనకిష్టంలేదా? ఇది అందరూ ఆలోచించాలని కోరుతున్నారు రాష్ట్రవ్యాప్త క్రైస్తవులు.

ప్రలోభాలకు మతాలు మారగలరేమోగాని 'మనస్సులు' మార్చుకోలేరన్నది నగ్నసత్యం. యేసుక్రీస్తు లోకానికి చెప్పింది మీ మతాలు మారండని కాదు. మతాలు మార్చుటకు ప్రయత్నించేవారిని ఆనాడే ఛీదరించుకున్న మహనీయులాయన. అందుకు సాక్ష్యంగా ఆనాడే బైబిల్లో వ్రాయబడిందీ వాక్యము...

**★ అయ్యో, వేషధారులైన శాస్త్రులారా, పరిసయ్యులారా, ఒకని మీ మతములో కలుపుకొనుటకు మీరు సముద్రమును భూమిని చుట్టివచ్చెదరు; అతడు కలిసినప్పుడు అతని మీకంటె రెండంతలు నరకపాత్రునిగా చేయుదురు.**

పై మాట క్రైస్తవుల నోట నిత్యం పలుకుతుంది. అది అక్షర సత్యమై నేడు లోకమంతా అలలారుతోంది. ఇటువంటి అనేక వాక్యాలద్వారా దేవుడు క్రైస్తవులను దినదినం బలపరుస్తూ లోకంలో తన కుమారుడైన క్రీస్తుకు సాక్షులుగా కన్పింపజేస్తున్నారు.అందుకు 'దేవునికి స్తోత్రము'. ఆ మాటలే మా బోటివారికి శిరోధార్యమై మారుమనస్సు కల్గించి ఆధ్యాత్మికంగా బలపరుస్తున్నాయి. దేవుని రాజ్యంలో పౌరులంగా మమ్మల్ని తీర్చిదిద్దుతున్నాయి. దేవునిది ప్రేమరాజ్యం. ఆ రాజ్యాన్నే మీలో చూపండన్నదే బైబిల్ బోధ సారాంశం. క్రైస్తవుల్లో రాక్షస రాజ్యానికి తావులేదు. దేవుని రాజ్యమెలా ఉంటుందో తమ బ్రతుకుల్లో చూపే వారే యేసుక్రీస్తు శిష్యులు. వారే క్రైస్తవులు. సమాజ మార్పుకు, సుఖసంతోషాలకు కారకులవాలన్న కోరికతో తమకున్నవాటినీ పోగొట్టుకొనుట కిష్టపడతారు. పోగొట్టుకోవడమే క్రైస్తవ్యమంటే అంటారు బైబిల్లోగల దేవుని మనస్సెరిగినవారు.

కాషాయమవాలని పరిపూర్ణానంద ఏకంగా దేశం గురించే మాట్లాడేస్తున్నారు. మన రాష్ట్రం వరకు, అందునా ఆయనున్న కాకినాడ వరకు ఆయన ముందుగా ప్రయత్నించి చూడాలి అంటున్నారు ఆ ప్రాంత క్రైస్తవులు. నోస్ట్రడామస్ చెప్పకపోతే దేశం కాషాయ మయమవదా? లేక నోస్ట్రడామస్ చెప్పాడని దేశం కాషాయ మయమవుతుందా? ఈ మాటలు చోద్యంగా అన్పించుటలేదాయని ప్రశ్నిస్తున్నవారూ గలరు. దీనిపై పరిపూర్ణానంద స్పందనెలా ఉంటుందో చూడాల్సిందే! *(తదుపరి 'క్రైస్తవనాడు'లో మరికొంత)*

Serve by Love Upgrade by learning

**INA THEOLOGICAL OPEN UNIVERSITY**

*Studies & Research* AUTONOMOUS

**ఐయన్‌ఏ థియోలాజికల్ ఓపెన్ యూనివర్సిటీ**

*(The Constituted Institution of Indian National Apostolic Diocese, India's First Indigenous Diocese for Independent Pastors Founder/ National Bishop Dr. Paul, RT. Maran)*

Regd. Office : No.7, Church Street, Ashok Nagar, GUDIYATHAM - 632602, Vellore (Dt.) T.N., S. India.

**OFF CAMPUS AND DISTANCE EDUCATION PROGRAMME**

*ప్రభువునందు ప్రియ దైవజనులకు శుభవార్త!*

INA DIOCESE లోని INA OPEN UNIVERSIRY నుండి B.D., M.Th. చదువుకొనుటకు అవకాశం కల్పించబడుచున్నది. మీరు ఏ జిల్లావారైనా పర్వాలేదు. నెలకు ఒక్కరోజు క్లాసులకు రావలయును. సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ ఎదురుగా గల SPG చర్చినందు నెలకు ఒక్కరోజు అనగా ప్రతి నెలా రెండవ బుధవారం M.Th. క్లాసు, ప్రతి నెలా రెండవ గురువారం B.D. క్లాసు నెలకు ఒక్కరోజు చొ॥న 28 నెలలు జరుగును. అనుభవం కలిగిన ప్రొఫెసర్స్ బోధించెదరు. 28 నెలలు పూర్తి అయిన వెంటనే INA డయాసిస్ నేషనల్ బిషప్‌గారు మరియు ఆయా ప్రాంతాల బిషప్‌గార్ల ద్వారా అభిషేకించి INA యూనివర్సిటీ నుండి సర్టిఫికెట్ ఇవ్వబడును. ఇప్పటివరకు అనేకమంది ఈ సర్టిఫికెట్ పొంది దేవుని పరిచర్యలో ఆశీర్వదించబడుచున్నారు. అడ్మిషన్లు జరుగుచున్నవి. ఆసక్తి కలిగిన దైవజనులు వెంటనే సంప్రదించండి.

**వివరములకు : 9000393710, 9059660083**

ఇట్లు
*INA డయాసిస్, హైదరాబాద్.*

*An Upgraded Episcopal Diocese and Public Religious Charitable Trust (I.T. Act 1882-Regd. No. 529/06) Registered Under Section 12AA(1)(b)(i) of the income Tax Act, 1961. Scheduled Under part 1 Section 5(1) Part IV Section 32,33,34,37, and Part VI Section 64 of the Indian Christian Marriage Act 1872 (15/1872) Constituted Under the Christian Clergy rites and traditions.*

**INDIAN NATIONAL APOSTOLIC DIOCESE** - INA - DIOCESE

#7, Church Street, Ashok Nagar, Gudiyatham - 632 602, Vellore District. T.N. India.

INA డయాసిస్ వారి ద్వారా నిజముగా దైవసేవలో సంఘము ఉన్న దైవజనులకు భారతదేశ చట్ట ప్రకారం వివాహములు చేయుటకు Episcopal అధికారము కల్పించబడును. మరియు Theological B.D. ట్రైనింగ్ చేయుటకు ప్రవేశము కల్పించబడును.

**NAD ద్వారా వివాహ లైసెన్స్ కావలసినవారు :**

1. 5 పాస్‌పోర్టు సైజు, 5 స్టాంప్ సైజు ఫోటోలు జతపరచవలెను.
2. ఐడెంటిటి కార్డు (రేషన్, డ్రైవింగ్, ఓటరు) ఏదో ఒకటి జతపరచవలెను.



**అప్లికేషన్ పంపవలసిన అడ్రస్ :** *Oversear*
**బిషప్ డా॥ జె. ప్రభుదాస్,**
**అమరావతి ప్లాట్స్, చెంచుపేట, తెనాలి - 522 202. గుంటూరు జిల్లా.**
**సెల్ : 9000393710**



*Printed ,Published , Edited and Owned by Y.Kanaka Raju, #16-461, J.B. Nagar, Sector -5, Arilova, Visakhapatnam - 530 040, Andhra Pradesh.*
*Ph : 9490266640,9346960601. E-mail: y_kanakaraju1@yahoo.co.in., Printed at Vinay Offset Printers, Amaravathi Hotel Lane, Dabagardens, Visakhapatnam - 20*